

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 28 | జనవరి | 2026 | పేజీలు : 18




# నేటి నుంచి జన జాతర

**తరలివస్తున్న భక్తజనం**

**అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్న అధికార యంత్రాంగం**

**నేడు గద్దెకు చేరనున్న సారలమ్మ , గోవిందరాజు ,పగిడిద్ద రాజులు**

**సాయంత్రం 6 గంటలకు ఈ మహత్తర ఘట్టం**

మంగపేట, జనవరి 27, సూర్య (మేజర్ న్యూస్): ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తుండగా ఆ సమయం రానే వచ్చింది. కోట్లల్లో భక్తులు వివిధ రాష్టాల నుంచి సైతం తరలి వస్తున్నారు. ఈ మహత్తర ఘట్టం కోసం మిగతా 2లో..



## మహోన్నత ఘట్టానికి.. సమయం ఆసన్నం

**మేడారం జాతరకు తొలి అడుగు**

**కన్నెపల్లి నుండి సమ్మక్క కుమార్తె సారలమ్మ రాక**

**కొండాయి నుండి గోవిందరాజు రాక**

**పూనుగొండ్ల నుండి పెళ్లికుమారుడిగా పగిడిద్దరాజు పయనం**

**పడిగిద్ద రాజుకు స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి సీతక్క**

2 లో





# మోగిన నగారా

**మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం**

**నేటి నుండి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ**

**ఈ నెల 30తో ముగియనున్న నామినేషన్ల స్వీకరణ**

2 లో



**ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు**

**అమలులోకి వచ్చిన ఎన్నికల నియమావళి**

**వేడెక్కిన రాజకీయం**

## వాజేడు పోలీస్ స్టేషన్‌లో మిస్‌ఫైర్

5లో..









# మోగిన నగారా

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య, మున్సిపల్ ఎన్నికలకు నగరా మోగింది. మంగళవారం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో పాటు ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చింది. ఈనెల 28(నేటి) నుండి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 30 తో ముగియనున్న నామినేషన్ల స్వీకరణ గడువు. ఫిబ్రవరి 11న పోలింగ్, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు జరగనుంది. రిపోలింగ్ ఎక్కడైన ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు.

### వేడెక్కిన రాజకీయం...


ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడడంతో బలమైన అభ్యర్థుల ను రంగంలోకి దింపేందుకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపి లు దృష్టి సారించాయి. ఆర్థికంగా బలంగా ఉన్న వారితో పాటు పలుకుబడి ఉన్న వారిని గుర్తించి టికెట్ ఇచ్చే పనిలో నిమగ్నమయ్యారు. ఇక మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించడంతో పట్టణాల్లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. రిజర్వేషన్లు ఖరారు నుండి కౌన్సిలర్ల స్థానాల్లో బరిలో ఉండాలనుకున్న ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. గుర్తుల తో నిర్వహించే ఎన్నికలు కావడంతో ఆయా రాజకీయ పార్టీలు సైతం మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తమ వారిని గెలిపించుకోవాలన్న పట్టుదలతో ఉన్నారు. ఒక్కొక్క స్థానానికి కనీసం ఇద్దరు, ముగ్గురు చొప్పున పోటీ పడేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇదే క్రమంలో రిజర్వేషన్లు తమకు వస్తాయని ఆశించి భంగపడిన వారిలో నిరాశ నెలకొంది. ఇప్పటికే పార్టీల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు గెలుపు గుర్రాలు ఎవరన్న దాని పై ఎవరికి వారే కసరత్తు పూర్తి చేశారు. మున్సిపల్ నోటిఫికేషన్ తో పట్టణాల్లో ఎన్నికల కోలాహం నెలకొంది.

# నేటి నుంచి..జన జాతర

మొదటి పేజీ తరువాయి..

వేల మైళ్లు దాటి తల్లుల సన్నిధికి చేరుకుంటున్నారు. మేడారం మాహా జాతర నేటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇసుక వేస్తే రాలదు అన్న రీతిలో భక్తులు, ప్రజలు పోటెత్తు తున్నారు. మేడారం మహా జాతర నేపథ్యంలో గత నెల రోజుల నుంచి సైతం భక్తులు తరలి వచ్చి మొక్కులు సమర్పించుకుంటున్నారు. నేటి నుంచి 3 రోజుల పాటు జరుగు ఈ మహా జాతరకు భక్తులు, ప్రజలు తండోప తండాలుగా బస్సుల్లో, కార్లల్లో, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, బొలెరో వాహనాలే కాకుండా వివిధ వాహనాలలో కుటుంబ సమేతంగా మేడారం గడ్డకి చేరుకుంటున్నారు. మేడారం చుట్టూ అరణ్యం అందులోనే వంట, అక్కడే నిద్ర, చిన్న పెద్ద తేడా లేదు అందరి ఎదురు చూపులు ఆ సమ్మక్క, సారలమ్మ దర్శనం కోసమే, గుడి లేని దైవం, గుడి తలుపులు లేని దైవత్వం, అందరి నమ్మకం అమ్మల మీదే. విదేశాలకు పాకుతున్న ఈ మహా మేడారం జాతర ఈ ఏడాది కొత్త అందాలతో చూడ ముచ్చటగా ముత్సాబైంది. నూతన కట్టడాలతో సమ్మక్క- సారలమ్మ గద్దెలకి నూతన శోభ సంతరించుకుంది. తల్లుల దర్శనం కోసం వచ్చే భక్తులు మంచి అనుభూతి పొందుతున్నారు. గిరిజన సంప్రదాయంతో జరుగుతున్న, ఈ అందాల మేడారం జాతరకు వెళ్ళడానికి లేట్ ఎందుకు, ఇక రై, రై, అంటూ వెళ్ళడమే.





### గద్దెకు చేరనున్న సారలమ్మ మరియు గోవిందరాజు, పగిడిద్ద రాజులు...

మేడారం మహా జాతర నేటితో ఆరంభం కానున్న నేపథ్యంలో మొదటి రోజులో భాగంగా కన్నెపల్లి నుండి సారలమ్మను, పూనుగొండ్ల నుండి గోవిందరాజు, పగిడిద్ద రాజులను గద్దెల వద్దకు తీసుకొని వస్తారు. గిరిజన సంప్రదాయం ప్రకారం ముందుగా పూజలు నిర్వహించి, భారీ పోలీస్ బందోబస్త్ నడుమ కుంకుమ భరణిలో కన్నెపల్లి నుంచి సారలమ్మ ను పూనుగొండ్ల నుండి గోవిందరాజు, పగిడిద్ద రాజులను సుమారు 6 గంటల ప్రాంతంలో గద్దెలకు చేర్చడంతో జాతర మహా ఘట్టం మొదలవుతుంది.

### రేపు గద్దెకు చేరనున్న సమ్మక్క..

జాతర రెండవ రోజులో భాగంగా సమ్మక్కని చిలకల గుట్టలోని అటవీప్రాంతంలో ఉన్న ఆలయం నుంచి భారీ బందోబస్త్ నడుమ కుంకుమ భరణిలో అమ్మ వారిని పూజారులు గద్దెకు తీసుకొని వస్తారు. దీనితో నిండు జాతర ప్రారంభమై భక్తులు అమ్మవారికి నిలువెత్తు బంగారంతో మొక్కులు సమర్పించుకుంటారు.







# మహోన్నత ఘట్టానికి.. సమయం ఆసన్నం

మేడారం బృందం, జనవరి 27 (మేజర్ న్యూస్ సూర్య): ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహోన్నత ఘట్టానికి నేడు సమయం ఆసన్నమైంది. మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు అంకురార్పణ జరుగుతోంది. వనదేవతల కొలువు తీరే ఈ అపురూప ఘట్టంలో మొదటి ఘట్టం అత్యంత కీలకం. సమ్మక్క తల్లి భర్త, పగిడిద్దరాజు గద్దెనెక్కేందుకు సమయం ఆసన్నమైంది. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లాలో గంగారం మం డలం పూనుగొండ్ల కామారంలో పండుగ వాతావరణం నెలకొంది .పూను గొండ్ల నుంచి మేడారం వరకు.. ఆధ్యాత్మిక యాత్ర జరగనున్నది. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల గ్రామం ఇప్పుడు భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. సమ్మక్క తల్లికి పగిడిద్దరాజు భర్త అని, అందుకే ఆమె మహబూబాబాద్ జిల్లా కోడలని భక్తులు నమ్ముతారు. పెనక వంశీయుల సంప్రదాయం ప్రకారం, ఈ నెల 27న స్వామివారిని పెళ్లికుమారుడిగా ముస్తాబు చేశారు. పసుపు, కుంకుమలు అద్ది, వెదురు ప్రతిమ రూపంలో పడిగె పై పగిడిద్దరాజును ఉంచి.. సుమారు 70 నుంచి 80 కిలోమీటర్ల అటవీ మార్గం గుండా కాలినడకన మేడారం తరలిస్తారు.ఈ యాత్రలో ఆదివాసీల సంప్రదాయం అడుగడుగునా కనిపిస్తుంది. డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాల మధ్య భక్తుల జయజయధ్వానాలతో అడవి దారి మార్మోగుతుంది. దారి పొడవునా కర్లపల్లి, గుండ్లవాగు ప్రాజెక్టు, పసర, పడిగాపూర్ వంటి ప్రాంతాల్లో స్వామివారు బస చేస్తారు. ముఖ్యంగా





పూనుగొండ్ల మహిళలు'వరుడిగా వెళ్లి, మరుపెళ్లికి రావయ్యా' అంటూ పూనుకొండ్ల కామారం గ్రామస్తులు పెనుక వంశీయులు సాగనంపారు.

### జాతరకు పగిడిద్దరాజే కీలకం..

పగిడిద్దరాజు మేడారం గద్దెపై కొలువుదీరిన తర్వాతే, మహాజాతర అధికారికంగా ప్రారంభమైనట్లు భావిస్తారు.పగిడిద్దరాజు రాకతోనే మేడారంలో జాతర జోరు మొదలవుతుంది. ఆయన గద్దెనెక్కిన అనంతరమే గురువారం చిలకలగుట్ట నుంచి సమ్మక్క తల్లిని తీసుకువచ్చే ప్రధాన ఘట్టం జరుగుతుంది. ఈ అపురూప వేడుకను కళ్లారా వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మహబూబాబాద్ జిల్లాలో గంగారం మండలం పోనుగొండ్ల వెళ్లి పగిడిద్దరాజుకు స్వాగతం పలికారు. పడిగిద్దరాజు పడిగతో పాటు పూజారులు పెనక వంశీయులు బయలుదేరి బుధవారం సాయంత్రం మేడారం చేరుకొని ఉన్నారు. దీనికి పోలీసులు, స్థానిక ప్రజా ప్రతినిధులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి దేవున్ని గద్దెపై నిలిపేంతవరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలి

### మేడారంకు బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, జనవరి 27 మేజర్ న్యూస్: మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు తరలి వెళ్లే వారు సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను వినియోగించు కోవాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పరకాల డిపో ఆధ్వర్యంలో మేడారం జాతరకు భక్తులను తరలించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జెండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, మండలాలకు చెందిన భక్తులు మేడారం జాతరకు తరలించడానికి ప్రత్యేక బస్సుల కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రైవేట్ వాహనాల కన్నా ఆర్టీసీ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను ప్రయాణికులు, భక్తులు వినియోగించు కోవాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం





కోసం చిట్యాల నుంచి మేడారంకు 30 బస్సులను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, పరకాల డిపో మేనేజర్ జి రాంప్రసాద్, ఎస్టిఐ కృష్ణ కుమారి, స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, వార్డ్ మెంబర్ నవీన్, జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు, దొడ్డి కిష్టయ్య, గంగాధరి రవీందర్, మాజీ ఎంపిటిసిలు కట్కూర్ పద్మ నరేందర్, దబ్బెట అనిల్, గడ్డం కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, బుర్ర లక్ష్మణ్, కొక్కుల సదానందం, ఆర్ టి సి మేడారం క్యాంపు ఇన్ చార్జీలు కేకే స్వామి, సాద నందకుమార్, బూర రవీందర్, యాదగిరి, నరసింహా రాములు, కంచర్ల శ్రీనివాస్, నారాయణ, సారయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### పురుగుల మందు సేవించి

# యువకుడు ఆత్మహత్య



రాయపర్తి జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య : తనకు పెళ్లి కాదు అని అపోహ చెంది ఓ యువకుడు తాగిన మైకంలో క్షణికావేశానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దుబ్బ తండ గ్రామంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది మృతుని బంధువులు మరియు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని దుబ్బా తండా గ్రామానికి చెందిన బట్టు మురళి (22 ) అనే యువకుడు తనకు పెళ్లిచూపులై అట్టి పెళ్లిచూపులు రద్దు కావడంతో మనస్తాపం చెంది తనకు పెళ్లి కాదు అని అపోహ చెంది ఈనెల 13వ తేదీన గ్రామ సమీపంలో ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ పక్కనే మద్యం తాగి దానితోపాటు పురుగుల మందు సేవించాడు వెంటనే అతని మిత్రుడు సిద్దుకు ఫోన్ చేసి త్వరగా అక్కడికి రావాలని చెప్పాడు దీంతో సిద్దు అక్కడికి వెళ్లి చూసేసరికి మురళి పురుగుల మందు తాగి అక్కడ పడి ఉన్నాడు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం తొర్రూర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు అక్కడి డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం వరంగల్ లోని ఎంజిఎం కు తరలించగా చికిత్స పొందు మంగళవారం ఉదయం మృతి చెందినట్లు వారు తెలిపారు మృతుని తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు

### దుబ్బజాతర రోడ్డు మార్గంలో

## తుమ్మ చెట్లు తొలగింపు

### అడువాలపల్లి ఉప సర్పంచ్ రాజేందర్



మల్హర్, జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని అడ్వాలపల్లి గ్రామం నుండి దుబ్బజాతర సమ్మక్క సారలమ్మ జాతరకు గ్రామ ప్రజలు వెళ్లడానికి సౌకర్యార్థం రోడ్డు మార్గాన ఉన్న చెరువు కట్ట పై ఇరువైపుల తుమ్మ చెట్లు ఏపుగా ఉండడంతో దుబ్బపేట ఉప సర్పంచ్ బానోతు రాజేందర్ భక్తుల సౌకర్యార్థం మంగళవారం జెసిబి సహాయంతో తుమ్మ చెట్లు తొలిగించారు. ఈ కార్యక్రమంలో గంట వెంకటేష్, ఇప్ప కృష్ణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్నవరం చెరువు సందర్శన నిలిపివేత

గోవిందరావుపేట, జనవరి 27 (మేజర్ న్యూస్ సూర్య): జిల్లాలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా, పర్యాటకులకు స్వర్గధామంగా నిలిచే లక్నవరం చెరువు పర్యటనను మంగళవారం ఉదయం నుండి పోలీసులు నిలిపివేశారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర దృష్ట్యా ప్రతి జాతర సమయంలో లక్నవరం సందర్శనం వారం రోజులపాటు నిలిపివేయడం ఆడవాయితీగా వస్తుంది. జాతరకు తరలివచ్చే భక్తులు లక్నవరం చెరువు సందర్శనకు వెళ్తే ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తడంతో పాటు చెరువు ప్రాంతంలో పార్కింగ్ సమస్య ఉండడంతో లక్నవరం చెరువు సందర్శనను నిలిపివేస్తారు. ఇందులో భాగంగానే మంగళవారం ఉదయం నుండి భారీకేట్లు ఏర్పాటు చేసి లక్నవరం చెరువు సందర్శనను నిలిపివేసి పోలీసులను పహారాగా ఏర్పాటు చేశారు. కాగా మంగళవారం సుధీర ప్రాంతాల నుండి సమ్మక్క సారలమ్మ తల్లి దర్శనాన్ని చేసుకొని తిరుగు ప్రయాణంలో లక్నవరం చెరువు అందాలను చూద్దామని




ఆశపడ్డ ప్రయాణికులకు నిరాశే ఎదురయింది.

# ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడి కేంద్రాలు బలోపేతం



### సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

### ఒకటవ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు

గణపురం రూరల్, జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య,: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే అంగన్వాడీ కేంద్రాలు బలోపేతమయ్యాయని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ ఆదిముల్ల దేవకమ్మ ఆధ్వర్యంలో చిన్నారులకు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్ రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లులు ,గర్భిణులు అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి తీసుకురావాలని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు. అనంతరం చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లులు గర్భిణులు పాల్గొన్నారు.



# మేడారం జాతరకు విద్యుత్ శాఖ సిద్ధం





ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

నాలుగు వేర్వేరు మార్గాల నుండి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు

క్షేత్రస్థాయిలో విద్యుత్ పనుల పర్యవేక్షణ ,

ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద లోడ్ పరిశీలన

రేడియో ఫ్రీక్వెన్సీ టెక్నాలజీతో 106 ట్రాన్స్ఫార్మర్ల పర్యవేక్షణ.

విద్యుత్ శాఖ సిబ్బందికి ఎన్పీడీసీఎల్ లోగో టి-షర్టుల పంపిణీ

మేడారం బృందం, జనవరి 27 (మేజర్ న్యూస్ సూర్య): మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన విద్యుత్ అధికారులతో మేడారంలో పర్యటించి విద్యుత్ సరఫరా తీరుతెన్నులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 132 కెవి కమలాపూర్ , పస్రా , ములుగు నుండి వచ్చే 33 కెవి నాలుగు వేర్వేరు మార్గాల నుండి ప్రత్యామ్నాయ సరఫరా కోసం డి.పి. స్ట్రక్చర్తో కూడిన 8 పోల్ వ్యవస్థను పర్యవేక్షించారు. 106 ట్రాన్స్ఫార్మర్లను నేరుగా సబ్ స్టేషన్ నుండి మానిటర్ చేసేందుకు రేడియో ఫ్రీక్వెన్సీ వ్యవస్థను ఏర్పాటు చేశామని, దీని ద్వారా సమస్యను తక్షణమే గుర్తించి సరిచేయవచ్చని తెలిపారు. జాతర విధుల్లో ఉండే సిబ్బంది కోసం 55 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వీరికి ఏడీఈ, ఏఈ స్థాయి అధికారులు పర్యవేక్షకులుగా ఉంటారు. సమ్మక్క సబ్ స్టేషన్ వద్ద సిబ్బందికి ఎన్పీడీసీఎల్ లోగోతో కూడిన టి-షర్టులను సీఎండీ పంపిణీ చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా ను ఎప్పటికప్పుడు మానిటర్ చేయడానికి 600 మంది సిబ్బందిని జాతర కొరకు నియమించడం జరిగిందని చెప్పారు. వీరందరికి అన్ని వసతులు ఏర్పాటు చేశామని, 70 టెంట్లను కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. తాడ్వాయి, పస్రా సబ్



స్టేషన్లను సందర్శించిన సీఎండీ కొత్తగా నిర్మిస్తున్న సెక్షన్ ఆఫీస్, గట్టమ్మ వద్ద సబ్ స్టేషన్ పనులను వేగవంతం చేయాలని ఏజెన్సీలను ఆదేశించారు. జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి.మోహన్ రావు టి .మధుసూదన్ , చీఫ్ ఇంజనీర్ కె .రాజు చౌహన్ , సీఈ ఐటి శ్రవణ్ కుమార్, జియం ఐటి శ్రీనివాస్, ములుగు ఎస్ఈ ఆనందం , భూపాలపల్లి ఎస్ఈ మల్చూరు , డిఈ ములుగు పులుసం నాగేశ్వర రావు , డిఈ ఎమ్మార్పీ అండ్ కన్స్ట్రక్షన్ సదానందం, డిఈ టెక్నికల్ భాస్కర్ , ఈ ఈ సివిల్ వెంకట్ రామ్ , ఏడీఈ లు రాజేష్ , వేణుగోపాల్ , సందీప్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు .

## భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికలకు

# నోడల్ అధికారుల నియామకం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 27 మేజర్ న్యూస్: భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహించనున్న 2వ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మాన్పవర్ మేనేజ్మెంట్, శిక్షణ, బ్యాలట్ బాక్సులు, రవాణా, మెటీరియల్ మేనేజ్మెంట్, ఖర్చుల పర్యవేక్షణ, మీడియా, హెల్ప్లైన్, ఫిర్యాదుల పరిష్కారం, మైక్రో ఆబ్జర్వర్లు తదితర అంశాలకు జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. నియమిత అధికారులు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.

**మున్సిపల్ ఎన్నికల్లో ఆర్ఓల పాత్ర కీలకం కలెక్టర్ రాహుల్ శర్మ**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఆర్ఓల విధులు అత్యంత కీలకమైనవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో ఆర్ఓలు, ఏఆర్ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నోటిఫికేషన్ జారీ నుంచి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అన్ని దశల్లో నిష్పక్షపాతంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, ఆర్ఓలు, ఏఆర్ఓలు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు దేశానికి రోల్ మోడల్



ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం కు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని రాజుపేట యందు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో ఎస్సీ,ఎస్టీ, బీసీ



మైనారిటీ పిల్లలందరూ కులమతాలకు అతీతంగా చదువుకోవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. పాఠశాలల్లో చదువుతోపాటు , అన్ని వసతులు ఉంటాయని, ప్లే





గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల వల్ల మానసికంగా విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ భవిష్యత్ తరాలకు దిశానిర్దేశం చేసే కేంద్రంగా నిలుస్తుందన్నారు. పరకాల పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తున్నామని, మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

వరంగల్ ,జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టా



లని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ డాక్టర్ సత్య శారద  మాట్లాడుతూ జిల్లాలోని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నర్సంపేట 30, వర్ధన్నపేట 12 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఎ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి ధారా కవిత, జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, నర్సంపేట ,వరంగల్ ఆర్డీవోలు సుమ, ఉమా రాణి, నర్సంపేట, వర్ధన్నపేట కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి, రంజాన్ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం




వరంగల్ , జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా కలెక్టరేట్లో మంగళవారం  ఉదయం మహాశివరాత్రి, రంజాన్  ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వేద పండితులు, ముస్లిం పెద్దలు, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, జిల్లా అధికారులు హాజరై మహాశివరాత్రి,  రంజాన్ పర్వదినాల సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యం లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 15న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పిబ్రవరిలో  నెలలో ప్రారంభమయ్యే రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తారని, అందుకు అవసరమైన  ఏర్పాట్లలో భాగంగా దేవాలయాలు,  మసీదుల వద్ద కలరింగ్, లైటింగ్, క్లీనింగ్, తాగునీటి సౌకర్యాలు, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ దీపాల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాధాన్యత ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు మున్సిపల్ కమిషనర్ చాహత్  బాజ్ పాయ్ మాట్లాడుతూ బల్దియా తరపున చేయవలసిన ఏర్పాట్లను చేపడతామని మున్సిపల్ వాటర్  సప్లై ను సమయానుకూలంగా విడుదల చేయుటకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో చేయవలసిన అన్ని  ఏర్పాట్లను చేయుటకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డిసిపి ధారా కవిత మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బందోబస్తు ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ అధికారి రమేష్, వరంగల్,  నర్సంపేట ఆర్డీవోలు సుమ,  ఉమారాణి,  సంబంధిత జిల్లా అధికారులు, వేద పండితులు,  మత పెద్దలు, పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ

**ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో వస్తుంది**

**ఫిబ్రవరి 11వ తేదీ న ఎన్నికలు**

**ఫిబ్రవరి 13వ తేదీన  ఓట్ల లెక్కింపు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: మున్సిపాలిటీ ఎన్నికలకు ఈనెల 28వ తేదీ నుండి  నామినేషన్లు స్వీకరణ ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలన మేరకు మున్సిపాలిటీలకు  నిర్వహించనున్న సాధారణ ఎన్నికల నిర్వహణకు  చేపట్టవలసిన ఏర్పాట్లపై  కలెక్టరేట్ సమావేశం మందిరంలో  మంగళవారం, సిబ్బంది,  సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ (బుధవారం)    ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00  గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని తెలిపారు జనవరి 30, 2026 వరకు నామినేషన్లు స్వీకరణ చివరి తేదీ అని తెలిపారు,  జనవరి 31వ తేదీ న  నామినేషన్ల ( స్క్రూట్నీ)  పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 3వ తేదీ న  నామినేషన్లు  ఉపసంహరణకు గడువు ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి 11వ తేదీన  ఉదయం 7.00  గంటల నుండి సాయంత్రం 5.00  గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 13 వ తేదీన   ఉదయం 8.00  గంటల నుండి ఓట్ల లెక్కింపు నిర్వహిస్తామని తెలిపారు.ఎన్నికల ను  పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు  చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు, నామినేషన్లు స్వీకరణ లో  నిబంధన ప్రకారము సమయం పాలన తప్పక పాటించాలని తెలిపారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా  నామినేషన్లు స్వీకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు . విధులు కేటాయించిన సిబ్బందికి ఎన్నికల నిర్వహణ నిబంధనల పై మాస్టర్ ట్రైనర్స్ ఎన్నికల నిబంధనలపై పలు సూచనలు సలహాలు చేశారు.  సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, స్టేషన్ ఘన్పూర్, జనగామ మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, విధులు కేటాయించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## వాజేడు పోలీస్ స్టేషన్‌లో మిస్‌ఫైర్



వాజేడు జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య ;ములుగు జిల్లా వాజేడు మండలం లోని స్థానిక పోలీస్ స్టేషన్లో మిస్ ఫైర్ అయిన ఘటన చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే తుపాకి శుభ్రం చేసే క్రమంలో మిస్ ఫైర్ అయినట్లు ఆ సమయంలో ఆ పక్కనే ఉన్న ఇద్దరు సిఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కు స్వల్ప గాయాలు అయ్యాయి .ఒక్కసారి స్టేషన్లో తుపాకీ పేలుడు శబ్దం రావడంతో ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. వెంటనే క్షతగాత్రులను స్థానిక వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. ఇటువంటి ప్రాణాపాయం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు మెరుగైన చికిత్స కోసం పెద్ద హాస్పిటలకు తరలించారు.

# మేడిగడ్డ వద్ద మేడారం వెళ్లే వాహన దారుల ఇబ్బందులు





మహాదేవపూర్. జనవరి 27.మేజర్ న్యూస్ సూర్య : మేడారం జాతరకు వాహణాల్లో వెళ్లే భక్తులు మేడిగడ్డ బ్యారేజ్ వద్ద ఇబ్బందులు పడ్డారు. నేడు జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు మేడారం వెళ్లేందుకు మహారాష్ట్ర.ఛత్తిస్ ఘడ్ రాష్ట్రాల నుండి బ్యారేజ్ మీదుగా మహాదేవపూర్ నుండి మేడారం వెళ్లడానికి దగ్గరి ప్రయాణం కాగా మహారాష్ట్ర వైపు ఉన్న బ్యారేజ్ గేటుకు తాళం వేయడంతో మేడారం వెళ్లేందుకు వచ్చిన వాహన దారులు నానా ఇబ్బందులు పడ్డారు. మేడిగడ్డ మీదుగా మేడారం వెళ్లడానికి అధికారులను మొరపెట్టుకున్న ససేమిరా గేటు తీయకపోవడంతో 40 కిలోమీటర్ల దూర ప్రయాణం గుండా తరలి వెళ్లారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడంతో భద్రత కారణాల వల్ల బ్యారేజ్ పైనుండి వాహనాల రాకపోకలు నిలిపివేసినట్లు అధికారులు తెలుపుతున్నారు.






## సమ్మక్క - సారలమ్మ పేర్లతో పువ్వులు అలంకరణ

### భక్తులందరినీ ఆకట్టుకుంటుంది



మేడారం జనవరి 27మేజర్ న్యూస్ సూర్య : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర జాతరకు ఇప్పటికే భక్తుల రాక మొదలైనందున నేటి నుంచి జరిగే జాతరకు సమ్మక్క,సారలమ్మ గద్దెలను ముస్తాబు చేస్తున్నారు.బెంగుళూరు నుండి 56 రకాల పువ్వులు తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు. సుమారు 11 క్వింటాళ్ల పువ్వులతో 45 మంది సిబ్బంది గద్దెల ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దనున్నారు.

# బార్ కౌన్సిల్ బరిలో11 మంది న్యాయవాద అభ్యర్థులు



న్యాయవాద సంఘాల ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమం



వరంగల్ లీగల్ జనవరి 27: మేజర్ న్యూస్ (సూర్య) ఈనెల 30న జరగబోవు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుల ఎన్నికల్లో (ఐదేళ్ల కాలపరిమితితో 2026-31) వరంగల్ హనుమకొండ జిల్లాల నుండి 11 మంది న్యాయవాద అభ్యర్థులు పోటీ చేస్తున్న క్రమంలో, వరంగల్ హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో టెన్ కోర్టు సమావేశ మందిరంలో న్యాయవాద అభ్యర్థుల పరిచయ కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ సభ్యత్వానికి పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాన్ని పరిచయం చేసుకొని న్యాయవాదులను ఓటు వేయాలనిఅభ్యర్థించారు.వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు జి. అన్నపూర్ణ ఎస్. అరుణ, కె.పి. ఈశ్వర్నాథ్, దుస్సా జనార్ధన్, బి. జయకర్, పిల్లి కార్తిక్, నల్ల మహాత్మ, ఎస్. నరసింహ స్వామి, జి. రవికుమార్, ఎం. సహోదర్ రెడ్డి, డి.సుధాకర్ లు ఓట్లను వేయాలని అభ్యర్థిస్తూ న్యాయవాదుల సంక్షేమానికి చేపట్టబోయే కార్యక్రమాలు, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి తమ కార్యాచరణను వెల్లడించారు. ఎన్నికల్లో తమకు కేటాయించిన సీరియల్ నంబర్ల ఆధారంగా ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.ఈ క్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ల అధ్యక్షులు వలుస సుధీర్ పులి సత్యనారాయణ లున్యాయవాద ఓటర్లు ఎన్నికలలో పాటించవలసిన సూచనలు ,విధివిధానాలు తెలుపుతూ అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఎన్నికల రోజున ప్రతి ఓటరు తప్పక తమతో బార్ అసోసియేషన్ ఐడెంటిటీ కార్డు తీసుకురావాలని,పోలింగ్ కేంద్రంలో క్రమశిక్షణ పాటించి, వరుసలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకోవాలని,సెల్ ఫోన్లు పోలింగ్ బూత్ లోపల అనుమతి లేదని,ఇతరులను ప్రభావితం చేసే విధంగా ప్రచారం చేయడం, చర్చలు చేయడం నిషేధమని చెబుతూ పోలింగ్ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, ఉదయం 10-30 నుండి సాయంత్రం 5-00 వరకు ఎన్నికలు జరుగనున్నవని,ఈ ప్రతిష్టాత్మక రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు న్యాయవాదుల ప్రజాస్వామ్య యుతంగా,అందరూ బాధ్యతాయుతంగా పాల్గొని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం చేయాలని పలువురు న్యాయవాద ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బార్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్, హనుమకొండ బార్ ప్రధాన కార్యదర్శి కొత్త రవి,ఇరు జిల్లాల బార్ సంయుక్త కార్యదర్శులు ముసిపట్ల శ్రీధర్ గౌడ్, ఎం.కే. అంబేద్కర్, మహిళా కార్యదర్శులు రేవూరి శశిరేఖ, రేణిగుంట నాగేంద్ర, గ్రంథాలయ కార్యదర్శులు గుండా కిషోర్, కాటబోయిన వెంకటేష్, కోశాధికారి చింతా సాంబశివరాజు, క్రీడా కార్యదర్శి నలిగంటి శివప్రసాద్, సి. మల్లేశ్, కార్యవర్గ సభ్యులు సిరబోయిన శ్రీనివాస్, కౌనాల ఆశీర్వాదం, ఇజ్జగిరి సురేష్, బోయిన శివకుమార్ యాదవ్, కలకోట్ల నిర్మల జ్యోతి, మర్రి రాజు, జాటోతు రవి, తోట అరుణ, ఇందిర వేదకుమారి, కమలాకర్ పిట్టల, దుబ్బ సునీల్, చింత



# దారులన్నీ మేడారం వైపు

## నేటినుండి మేడారం జాతర

మహాదేవపూర్. జనవరి 27.మేజర్ న్యూస్ సూర్య: నేటినుండి మేడారం లోని సమ్మక్క సారక్క మహా జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో మహాదేవపూర్ మండల కేంద్రం గుండా ప్రయాణించే భక్తులదారులన్నీ మేడారం వైపే చూస్తున్నాయి. మేడారం జాతరకు తెలంగాణా నుండే కాకుండా





చత్తీస్గడ్. మహారాష్ట్ర, రాష్ట్రాల నుండి సమ్మక్క సారక్క తల్లుల దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి వెళ్తున్నారు.తెలంగాణా లోని ఆదిలాబాద్. కాగజ్నగర్, కొమరం భీం జిల్లా మంచిర్యాల బెల్లంపల్లి చెన్నూర్ పట్టణాల నుండి కాకుండా ఛత్తీస్గఢ్లోని ఆహేరి ఆళ్లపల్లి, భూపాలపట్నం, మహారాష్ట్రలో



ని అంకిసా అసరెల్లి.సిర్వంచ తదితర పట్టణాల నుండి మండలం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం గుండా భక్తులు బస్సులల్లో, కార్లు, ట్రాలీ ఆటోలు, ట్రాక్టర్లు, డీసీఎం, లారీలల్లో భక్తులు మహాదేవపూర్ మండల కేంద్రం మీదుగా మేడారం తరలి వెళ్ళుతున్నారు. మహాదేవపూర్ రహదారి పై వాహనాలకు ఇబ్బంది కలగా కుండా సజావుగా వెళ్ళుటకు మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై పవన్ కుమార్, పోలీసులు వాహనదారులకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.మండలంలోని కుదురుపల్లి వాగు వద్ద రహదారి ఇబ్బంది కరంగాఉండటం వల్ల పోలీసులు పర్యవేక్షణ లో వాహనాలు నెమ్మదిగా వెళ్లేలా చూచిస్తున్నారు.





# పార్కు లలో గ్రీనరీ ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### హార్టికల్చర్ అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం

వరంగల్ టౌన్, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: పార్కులలో గ్రీనరీ ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో హార్టికల్చర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పరిధిలోని గ్రాండ్ ఎంట్రెన్స్ ప్రాంతాలలో గ్రీనరీ ఏర్పాటు తో పాటు సమర్థవంతం గా నిరంతరం పచ్చదనం ఉట్టిపడేలా నిర్వహణ కొనసాగాలని తెలిపారు. రాబోవు వన మహోత్సవాన్ని దృష్టి లో ఉంచుకొని అందుకు అనుగుణం గా నర్సరీల్లో మొక్కలను పెంచాల్సిన అవసరం ఉందని ఇందుకోసం బల్దియా నిర్వహిస్తున్న నర్సరీల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిశీలన జరిపి అందుకు అనుగుణం గా మొక్కలు పెంచేలా చూస్తామని పేర్కొన్నారు. నగరం లో పార్కులను అభివృద్ధి చేయడానికి డబ్ల్యు ఆర్ ఐ వారు అభివృద్ధి చేసి అందజేసిన డిజైన్ల కు అనుగుణం గా వరంగల్ పరిధి లోని సుందరయ్య నగర్ తో పాటు క్రిస్టియన్ కాలనీ ప్రాంతాల్లో గల పార్కు లలో పాటు హన్మకొండ పరిధి లోని బాల సముద్రం లో గల చిల్డ్రెన్స్ పార్క్ లో ఇంజనీరింగ్ సంబంధిత అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇదే క్రమం లో అట్టి పార్క్ యందు గ్రీనరీ కోణం లో అందుకు అనుగుణం గా ఇంజినీరింగ్ అధికారుల సహకారం తో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేయర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సి.హెచ్.ఓ రమేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి హార్టికల్చర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



### క్రెడిట్ కార్డ్ అమౌంట్ ఇంక్రీజ్ పేరుతో

# మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

### ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్




హనుమకొండ, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: క్రెడిట్ కార్డ్ అమౌంట్ ఇంక్రీజ్ చెస్తాను అని, అమాయకుల క్రెడిట్ కార్డ్స్ నుండి అమౌంట్ ట్రాన్స్ఫర్ చేసుకుంటూ మోసం చేస్తున్న బలోజు అఖిల్ అనే వ్యక్తి ని అరెస్ట్ చేసినట్లు హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ తెలిపారు. బలోజ్ అఖిల్ ఇంతకుముందు ఎస్బిఐ బ్యాంకు క్రెడిట్ కార్డ్స్ ఎగ్జిక్యూటివ్ గా పనిచేసినప్పుడు తన దగ్గరకు వచ్చిన కస్టమర్స్ ని మోసం చేసి క్రెడిట్ కార్డు అమౌంట్ లిమిట్ ఇంక్రీజ్ పేరుతో మోసం చేసి తన అకౌంట్ లోకి డబ్బులు ట్రాన్స్ఫర్ చేసుకోగా సుబేదారి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా విషయం తెలిసి ఎస్బిఐ బ్యాంకు వారు ఇతనిని పని నుండి తీసివేసినట్లు తెలిపారు. ఆ తర్వాత కూడా తాను ఎస్బిఐలో ఎగ్జిక్యూటివ్ గా పని చేస్తున్నాను అని చెప్పి తనకు తెలిసిన పాత కస్టమర్ల దగ్గరికి వెళ్లి క్రెడిట్ కార్డు అమౌంటు లిమిట్ ఇంక్రీజ్ చేస్తానని చెప్పి హనుమకొండ కు చెందిన ముగ్గురు బాధితుల దగ్గర నుండి సుమారు రెండు లక్షలు తన అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ చేసుకున్నాడు అదేవిధంగా హుస్నాబాద్ కు చెందిన బాధితుని నుండి 1,40,000 ట్రాన్స్ఫర్ చేసుకొని మోసం చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సర్విస్ సెంటర్, మీసేవ సెంటర్ మరియు ఇతర రిటైలర్స్ వారు క్రెడిట్ కార్డ్ హోల్డర్ ఫిజికల్ గా మీదగ్గరికి రాకుండా, ఎవరితో అయిన కార్డ్ పంపిన, మరొక వ్యక్తి కార్డ్ తెచ్చి ట్రాన్స్ఫర్ చేయమని చెప్పినా , అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయకూడదన్నారు. ఫోన్లో మాట్లాడి ఓటిపి చెప్పి కూడా అమౌంటు ట్రాన్స్ఫర్ చేయకూడదని తెలిపారు. ఒక వేళ గుర్తు తెలియని వ్యక్తులు తెచ్చిన కారడ్స్ తో అమౌంట్ ట్రాన్స్ఫర్ చేసినచో తదుపరి చర్యలకు భాధ్యులు అవుతారని హెచ్చరించారు. నిందితుని వద్దనుండి జీ20 ఆస్థా కారు , 10 వేల రూపాయల నగదు , ఒక గూగుల్ మొబైల్ ఫోన్ సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి బ్యాంకు వద్దకు వెళ్లి బ్యాంకు సిబ్బంది వారితో క్రెడిట్ కార్డు సంబంధించిన విషయాలు చర్చించాలని కోరారు.



## దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ చేసిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ టౌన్ ,జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని దివ్యాంగులకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఉపకారణలను మంగళవారం పంపిణీ చేశారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకారణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ దివ్యాంగులు విభిన్న రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. దివ్యాంగులకు రెట్రో ఫిట్టెడ్ మోటారైజెడ్ వెహికల్స్, బ్యాటరీ వీల్ చైర్స్, హైబ్రిడ్ వీల్ చైర్స్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్, లాప్ టాప్స్, 5ఎ స్మార్ట్ ఫోన్స్, మొబైల్ టాబ్స్ వంటి ఉపకారణాలు, పరికరాలను అర్హత కలిగిన దివ్యాంగులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వర్ధన్నపేట నియోజక వర్గం పరిధిలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా అర్హత కలిగి ఎంపిక కాబడిన దివ్యాంగులకు సహాయ ఉపకారణాల ప్రొసీడింగ్ కాపీ ని సోమవారం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. రాజమణి, ఫీల్ రెస్పాన్స్ ఆఫీసర్ అనిరుద్, వర్ధన్నపేట సీడీపీఓ దెబోరా, సూపర్వైసర్లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# చక్రవర్తి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



మేడారం బృందం, జనవరి 27 (మేజర్ న్యూస్ సూర్య): మేడారం జాతర సందర్భంగా బస్ స్టాండ్ నుండి గద్దెల వైపు వెళ్ళే మార్గాలో మ్యూజియం వద్ద హన్మకొండకు చెందిన ప్రముఖ చక్రవర్తి ప్రైవేట్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క మంగళవారం ప్రారంబించారు. జాతరకు వచ్చిన భక్తులు వైద్య సేవలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. మేడారం జాతరలో తరలివచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చక్రవర్తి హాస్పిటల్ యాజమాన్యం చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు. ఆస్పత్రి ప్రారంభోత్సవం అనంతరం చక్రవర్తి ఆస్పత్రి ఎండి డాక్టర్ తరుణ్ రెడ్డి చంద్రిక దంపతులను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పలువురు వైద్యలు, తదితరులు పాల్గొన్నారు







# కంపోస్ట్ తయారీ, రూఫ్ గార్డెన్ పద్ధతులను అవలంభించండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**53, 55, 56 డివిజన్ లలో క్షేత్ర స్థాయి లో శానిటేషన్ పరిశీలనలు**

**భీమారం చెరువు కట్ట ను సందర్శించిన కమిషనర్**

వరంగల్ టౌన్, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: స్థానిక కాలనీ వాసులు కంపోస్ట్ తయారీ, రూఫ్ గార్డెన్ పద్ధతులను అవలంబించాలని బల్దియా



కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. మంగళవారం నగర పరిధి లోని 53, 55, 56 డివిజన్ లలో క్షేత్ర స్థాయి లో శానిటేషన్ పరిశీలనలు చేపట్టి సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా స్థానిక కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని అవగాహన కలిగిస్తూ తడి, పొడి చెత్తను వేరుగా స్వచ్ఛ ఆటో కు అందించాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను విడనాడాలని, గృహ యజమాన్యాలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని చట్టం సూచిస్తుందని తెలిపారు. అట్టి నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానికం గా హోం కంపోస్ట్ తయారీ విధానం తో పాటు రూఫ్ గార్డెన్ తీరు ను ప్రత్యక్షం గా పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ కాలనీ వాసులు వీటిని అమలును ఆదర్శంగా తీసుకొని స్వతహాగా అట్టి పద్ధతులను నేర్చుకొని వారి గృహాల్లో అమలు చేయాలని సూచించారు. స్వచ్ఛ ఆటో లలో తడి పొడి చెత్త ను వేయడానికి వీలుగా విభజన ఉండాలని దీనితో పాటు ప్రమాదకర వ్యర్థాలు (హజార్డస్) వేయడానికి ప్రత్యేకం గా ఒక బిన్ ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భం గా భీమారం చెరువు కట్టను కలియ తిరిగిన కమిషనర్ చెరువు కట్ట ను సుందరం గా తీర్చిదిద్ది వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.



అనంతరం ఫిల్టర్ బెడ్ ను సందర్శించారు. కార్యక్రమం లో కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, డిఈ రవి కిరణ్ ,ఏఈ చంద్రకళ, సానిటరీ ఇన్స్పెక్టర్ భాషా నాయక్, కమ్యూనిటీ ఆర్గనైజర్ సకినాల రమేష్ , ఆస్కీ ప్రతినిధి రాజ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్లను ప్రశాంతంగా దర్శించుకోవాలి



### ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎంతో సురక్షితం

### మేడారానికి మహాలక్ష్మి పథకం వర్తిస్తుంది

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### గణపురంలో మేడారం బస్సు సర్వీసులు ప్రారంభించిన ఎమ్మెల్యే

గణపురం రూరల్, జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: ప్రశాంతంగా అమ్మవార్లను దర్శించుకోవాలని ఆర్టీసీ బస్సులోనే సురక్షితంగా ప్రయాణించా లని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలో పరకాల డిపో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడారం తాత్కాలిక డిపోలో బస్సు సర్వీసులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కోసం మేడారం





వెళ్లేందుకు పరకాల భూపాలపల్లి డిపోలు సంయుక్తంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యంగా మహిళలకు మహాలక్ష్మి పథకం మేడారం ప్రయాణానికి వర్తిస్తుందని అన్నారు. గణపురం మండల కేంద్రం నుండి 40 బస్సులను నడపడంతో పాటు 120 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ పరకాల డిపో మేనేజర్ జి రాంప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ విడిదీనేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా, దూడపాక శంకర్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, బత్తిని శివశంకర్ గౌడ్, రేగురి లక్ష్మారెడ్డి, సుంకరి సుధాకర్ రెడ్డి, దూడపాక పున్నం, కోడెపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



జఫర్ ఘడ్ , జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని సూరారం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రేవూరి రమేష్ సహకారంతో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మండలంలోని సూరారం, షా పెల్లి గ్రామాలలో సర్పంచులు తాళ్లపల్లి సుభాష్ చంద్రబోస్, మైదాస్ ప్రభాకర్ ల చేతుల మీదుగా గ్రామపంచాయతీ సిబ్బందికి, వికలాంగుల దుప్పట్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల పూర్ణచందర్ మాట్లాడుతూ గ్రామాలలో వైద్య సేవల పట్ల విద్య సేవల పట్ల గ్రామాలలో సర్పంచులు లయన్స్ క్లబ్ తో సహకరించి కార్యక్రమము లు చేపట్టడానికి ముందుకు రావాలని వారు కొనియాడారు సర్పంచులు ప్రభాకర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కార్మికులకు దుప్పట్లో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని రానున్న రోజుల్లో మంచి కార్యక్రమాలు నిర్వహించి కోరారు కార్యక్రమంలో సెక్రెటరీ అంచూరి యుగంధర్ లయన్స్ సభ్యులు శ్రవణ్ కుమార్ మాద శ్రీధర్ కూరపాటి రాజు మరియు మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల ఏలియా తో పాటు మమత రాజు ప్రభాకర్ బక్కయ్య సారంగం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రాజేందర్



గణపురం రూరల్ జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన రేపాక రాజేందర్ తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాజేందర్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిలు మల్లు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంతో కాలంగా వడ్డెర సంక్షేమం కోసం కృషి చేస్తున్న రాజేందర్ ను నియమించినట్లు ఆయన తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిలు మల్లుకు వడ్డెర కుటుంబ సభ్యులకు రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

### క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

### ముఖ్య అతిథులుగా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్

వెంకటాపూర్ (రామప్ప) జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య: క్రీడల్లో గెలుపోటములు సహజమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బండారుపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ






కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ హాజరై క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు మంచి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల గౌరవాన్ని పెంపొందించాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సందర్భంగా వారన్నారు. సమాజంలో చదువు అన్నిటికీ మూలమని, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. అనంతరం బాదం ప్రవీణ్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు బాదం ప్రవీణ్ ను శాలువాలతో సత్కరించారు.

## హామీల పేరుతో మోసం ములుగు మున్సిపాలిటీపై

# బీఆర్ఎస్ జెండా ఎగరాలి



ములుగు, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య : హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ములుగు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపించారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ నాయకులు, ఆశావాహులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగు మున్సిపాలిటీపై భారత రాష్ట్ర సమితి జెండా కచ్చితంగా ఎగరాలన్నారు. ఇందుకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. 2028 ఎన్నికల్లో విజయం బిఆర్ఎస్దేనని, కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అని జోస్యం చెప్పారు. ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమై ప్రజలలో ప్రజాధరణ కోల్పోయిందన్నారు. అనంతరం పలువురిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి, వేణు యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, పట్టణ అధ్యక్షులు విజయ్,



మండలాల అధ్యక్షులు రమేష్ రెడ్డి, రమణారెడ్డి, సునీల్, పాలేపు శ్రీను, మాజీ జెడ్పిటిసి సకినాల భవాని, గై రుద్రమ దేవి అశోక్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి శ్రీదేవి సుధీర్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, జంగిలి రవితేజ, కోనేరు నగేష్, భూక్య జంపన్న, వేములపల్లి బిక్షపతి, చంద్రమౌళి, మల్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 27 మేజర్ న్యూస్: భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహించనున్న 2వ సాధారణ ఎన్నికల షెడ్యూల్ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం విడుదల చేశారు. జనవరి 28 ఉదయం 10.30 గంటల నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై జనవరి 30 వరకు కొనసాగుతుంది. జనవరి 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ గడువు ఉండగా అదే రోజు తుది అభ్యర్థుల జాబితా విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 11న ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుండగా, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు. ఎన్నికలు పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.

## భూపాలపల్లి 6వ వార్డులో హామీలన్నీ నెరవేర్చాం

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి టౌన్, జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100 శాతం నెరవేర్చామని భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం 6వ వార్డులో నిర్వహించిన రమణన్న బస్తీబాట కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు, సీసీ రోడ్లు, సైడ్ కాలువలు, ఓపెన్ జిమ్, పార్కులు, ఇండ్ల పట్టాలు వంటి అభివృద్ధి పనులను మాజీ కౌన్సిలర్ ఎడ్ల మౌనిక కరాటే శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూర్తిచేశామని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి వార్డు అభివృద్ధిని కొనసాగించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కటకం జనార్దన్తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ధర్మారం ను మండలంగా ఏర్పాటు చేయండి



### ఎమ్మెల్యే రేవూరికి వినతి పత్రం అందచేసిన కార్పొరేటర్

గీసుగొండ జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య)ధర్మారం కేంద్రంగా నూతన మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషా శివ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని గ్రేటర్ వరంగల్ మునిస్పల్ కార్పొరేషన్ పరిధి లోని మున్సిపల్ లో విలీనమైన 15,16,17 డివిజన్ల పరిధిలోని పలు గ్రామాలు ప్రస్తుతం పరిపాలనాపరంగా తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నాయన్నారు. ప్రభుత్వ సేవలు,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సకాలంలో అందక ఇబ్బందులు తలెత్తుతున్నాయని,ప్రత్యేకించి ధర్మారం, జాన్ పాక,గరీబ్ నగర్,కీర్తి నగర్,ఆదర్శ నగర్,దూపకుంట ,వసంతాపూర్, స్తంబంపల్లి, గొర్రెకుంట, రెడ్డిపాలెం,మొగిలిచెర్ల, పోతరాజుపల్లి గ్రామాలను కలుపుతూ ధర్మారం కేంద్రంగా నూతన మండలంగా ఏర్పాటు చేస్తే, ప్రజలకు పరిపాలనా సౌలభ్యం పెరగడంతో పాటు అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని స్థానిక ప్రజల బలమైన ఆకాంక్షగా ఉందన్నారు. నూతన మండలం ఏర్పాటుతో ఈ సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి



గీసుగొండ జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య)మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 15,16వ డివిజన్ల పరిధిలో పలు అభివృద్ధి పనులకు గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి,మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ గార్లతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అంతకముందు శ్రీ కట్టమల్లన్న మల్లికార్జున స్వామీ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.అనంతరం 16వ డివిజన్ కీర్తి నగర్ లో వాసవి మాతా కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు.జాన్ పాకలో సి సి రోడ్డు,సి సి డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.15వ డివిజన్ గొర్రెగుంట లో సీసీ రోడ్,సిసి డ్రెయిన్ నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. పోతరాజు పల్లి గ్రామంలో వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన, మొగిలిచర్ల గ్రామంలో సిసి రోడ్డు, అంతర్గత రోడ్ల నిర్మాణా నికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్,కాంగ్రెస్,బిఆర్ఎస్ ముఖ్య నాయకులు



పాల్గొన్నారు.

# మేడారం జాతరకు విద్యుత్ శాఖ సర్వం సిద్ధం



### ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి

మేడారం జనవరి 27మేజర్ న్యూస్ సూర్య: నేటి నుండి జరుగు మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం ఆయన విద్యుత్ అధికారులతో మేడారంలో పర్యటించి విద్యుత్ సరఫరా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 132 కెవి కమలాపూర్,పస్రా, ములుగు నుండి వచ్చే 33 కెవి నాలుగు వేర్వేరు మార్గాల నుండి ప్రత్యామ్నాయ సరఫరా కోసం డి.పి. స్ట్రక్చర్తో కూడిన 8 పోల్ వ్యవస్థను పర్యవేక్షించారు . 106 ట్రాన్స్ఫార్మర్లను నేరుగా సబ్ స్టేషన్ నుండి మానిటర్ చేసేందుకు రేడియో ఫ్రీక్వెన్సీ వ్యవస్థను ఏర్పాటు చేశామని, దీని ద్వారా సమస్యను తక్షణమే గుర్తించి సరిచేయవచ్చని తెలిపారు. జాతర విధుల్లో ఉండే సిబ్బంది కోసం 55 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.ఏడీఈ, ఏఈ స్థాయి అధికారులు పర్యవేక్షకులుగా ఉంటారన్నారు. సమ్మక్క సబ్ స్టేషన్ వద్ద సిబ్బందికి ఎన్పీడీసీఎల్ లోగోతో కూడిన టి-షర్టులను సీఎండీ పంపిణీ చేశారు.నిరంతర విద్యుత్ సరఫరా ను ఎప్పటికప్పుడు మానిటర్ చేయడానికి 600 మంది సిబ్బందిని జాతర కొరకు నియమించడం జరిగిందని చెప్పారు.అన్ని వసతులు ఏర్పాటు చేశామని 70 టెంట్లను కూడా ఏర్పాటు చేశామని తాడ్వాయి, పస్రా సబ్ స్టేషన్లను సందర్శించిన సీఎండీ కొత్తగా నిర్మిస్తున్న సెక్షన్ ఆఫీస్, గట్టమ్మ వద్ద సబ్ స్టేషన్ పనులను వేగవంతం చేయాలని ఏజెన్సీలను ఆదేశించారు. జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి . మోహన్ రావు టి .మధుసూదన్ , చీఫ్ ఇంజనీర్ కె రాజు చౌహాన్ , సీఈ ఐటి శ్రవణ్ కుమార్, జియం ఐటి శ్రీనివాస్,ములుగు ఎస్ఈ ఆనందం, భూపాలపల్లి ఎస్ ఈ మల్చూరు,డిఈ ములుగు పి నాగేశ్వర రావు, డి .ఈ ఎం ఆర్ టి కంస్ట్రక్షన్ సదానందం,డీ.ఈ టెక్నికల్ భాస్కర్ ,ఈ ఈ సివిల్ వెంకట్ రామ్ , ఏడీఈ లు రాజేష్ , వేణుగోపాల్ ,సందీప్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు .

# మేడారం వెళ్తుండగా ట్రాక్టర్ బోల్తా

### పలువురికి స్వల్ప గాయాలు

### తప్పిన ప్రమాదం



గణపురం రూరల్ జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య:గణపురం మండలం చెల్పూర్ శివారులోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సమీపంలో మంగళవారం ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ఘటనలో పలువురికి స్వల్ప గాయాలు కాగా పెను ప్రమాదం తప్పింది.స్థానికుల వివరాల ప్రకారం, మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన కొందరు ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ట్రాక్టర్లో బయలుదేరారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సమీపానికి చేరుకున్న సమయంలో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్లో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు

# ఆల్ పెన్షనర్స్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర



గణపురం రూరల్ జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ డైరీలను మంగళవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కు అన్ని విధాల సహకరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల అధ్యక్షుడు ఊరుగొండ ఉప్పలయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి మార్త వెంకటరమణ జిల్లా ఉపాధ్యక్షులు పుప్పాల రామారావు కార్యవర్గ సభ్యులు రేగూరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పరశురాంపల్లి సర్పంచ్ ను సన్మానించిన డీఈఓ రాజేందర్



గణపురం రూరల్, జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పరుశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ ను మంగళవారం డీఈఓ కార్యాలయంలో డిఈవో రాజేందర్ మంగళవారం ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో సేవలు అందిస్తూ సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా డీఈఓ ను సర్పంచ్ సాంబయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఇఓ కార్యాలయ అధికారులు సిబ్బంది సాంబయ్య కు శుభాకాంక్షలు తెలిపారు.

# గణపురం బస్టాండులో మేడారం ప్రయాణికుల కష్టాలు



**మరుగుదొడ్లకు తాళాలు వేసిన ఆర్టీసీ అధికారులు**

**పనిచేయని బోరు మోటారు**

**తీవ్ర ఇబ్బందులు పడుతున్న మహిళా ప్రయాణికులు**



గణపురం రూరల్, జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: గణపురం బస్టాండు నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ మూత్రశాలలు లేకమేడారం జాతరకు≈ వెళ్లే ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుగతంలో పనిచేయని మరుగుదొ డ్లకు మరమ్మతులు చేపట్టిన ఆర్టీసీ అధికారులు మరమ్మతుల అనంతరం తిరిగి మళ్లీ మరుగుదొడ్లకు తాళాలు వేశారు. బస్టాండు ఆవరణలో ఉన్న బోరు మోటారు పనిచేయడం లేదు. దీంతో ఆర్టీసీ బస్టాండ్ మరుగుదొడ్లకు అన్ని మరమ్మతులు పూర్తయిన అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో మేడారం జాతరకు వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు ముఖ్యంగా మహిళల పరిస్థితి దయనీయంగా ఉంది. జాతర సమయం కావడంతో ప్రజలు అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్టాండ్ కు వస్తున్నారు. మరుగుదొడ్లు పనిచేయకపోవడంతో వారి పరిస్థితి ఎవరికీ చెప్పుకోలేని విధంగా ఉంది. ఈ విషయమై స్థానిక సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ భూపాలపల్లి ఆర్టీసీ డిఎం సింధు దృష్టికి మరుగుదొడ్ల విషయం తీసుకెళ్లినప్పటికీ ఆమె స్పందించడం లేదు. జాతర సమయంలో యుద్ధ ప్రాతిపదికన మరుగుదొడ్లు బోరు మోటార్ కు మరమ్మతులు చేపట్టి వాడుకలోకి తేవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## న్యాయ విద్యార్థిని శృతి కి ప్రధాన న్యాయమూర్తి అభినందనలు



వరంగల్ లీగల్: 27 జనవరి:మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన న్యాయ విద్యార్థిని కుమారి పొన్నం శృతిని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు.గణతంత్ర దినోత్స వం సందర్భంగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ తో బహుమతిని అందుకోవడం అభినందనీయం అన్నా రు. బాలికల హక్కులను కాపాడడంలో తన జ్ఞానాన్ని అందరికీ పంచాలని బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను అంతమొందించ డానికి కేవలం రాతపూర్వకంగా కాకుండా నిజజీవితంలో కృషి చేయాలని బహుమతి గ్రహీత పొన్నం శృతికి న్యాయమూర్తి సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు పాఠశాలకు ఉపకరణాలు అందించడం అభినందనీయం

జఫర్ ఘడ్ , జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిమ్మత్ నగర్ పాఠశాలకు ఆ పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మోదుగ వనజాత, గంగుల పులిందర్ రెడ్డి లు 13500 విలువైన టేబుల్ లను ఐదింటిని పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ జూన్ 2024 లో హిమ్మత్ నగర్ పాఠశాలకు బదిలీలు పదోన్నతుల మీద విచ్చేసిన పలువురు ఉపాధ్యాయులు తమ స్వంత నిధులు వెచ్చించి పాఠశాలకు అవసరమైన పలు విలువైన ఉపకరణాలు అందించారని తెలిపారు.. ఉపాధ్యాయులు ఇప్పటి వరకు విద్యార్థులకు త్రాగునీరు కోసం మినరల్ వాటర్ సౌకర్యం కల్పించి వాటర్ ప్యూరిఫయర్ అందించారని. ఒక నూతన వాష్ రూమ్ నిర్మాణం చేయుంచారని, భోజనశాల కిటికీలకు కార్యాలయం గది. కంప్యూటర్ గది.. స్టాఫ్ రూమ్ ల కిటికీలకు ఐరన్ మెష్ వెల్డింగ్ చేయించారని వివరించారు.. హిందీ స్కూల్ అసిస్టెంట్ మంజుల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ సమకూర్చడంలో సగం ఖర్చు భరించారని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు లయన్స్ క్లబ్ శివునిపల్లి ఆధ్వర్యంలో వాటర్ బాటిళ్లు.. డిక్షనరీలు.. ఉపేందర్ అనే ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్ గ్రామర్ పుస్తకాలు... ఇంగ్లీషు స్టడీ మెటీరియల్ మరియు రోటరీ క్లబ్ మరియు హోప్ స్వచ్ఛంద సంస్థ పల్లె రాజిరెడ్డి ఆధ్వర్యంలో టెన్త్ ఆల్ ఇన్ వన్ పుస్తకాలు... పరీక్ష సామాగ్రి... 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారని వివరించారు.. ఇవే కాకుండా పలు జాతీయ పండుగలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారని తెలిపారు... ఈ సందర్భంగా తరగతి గది టేబుళ్లు అందించిన వనజాత-పులిందర్ రెడ్డి దంపతులను గ్రామ సర్పంచి శ్రీమతి కడుదూరి మమత సోమిరెడ్డి.. మాజీ



సర్పంచ్ తాటికాయల అశోక్..మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి యార నీలమ్మ సోమిరెడ్డి.. ఉపసర్పంచ్ ఇంతల రాజు..అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి రాపర్తి రమ..వార్డు సభ్యులు పద్మ.. సరోజన.. సుభాష్ చంద్రబోస్.. రవి.. ఉపాధ్యాయులు కడారి వసంత..గాదె వెంకటస్వామి.. వెంగల జితేందర్.. దామెర ఉపేందర్..పోరిక మంజుల.. భూక్యా వంశీకృష్ణ..మాధవి... ప్రశాంత తదితరులు అభినందించారు...

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




ఇనుగుర్తి, జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం అధ్యక్షుడు మామిడి అశోక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు, శుక్లాల (క్యాటరాక్ట్) ఆపరేషన్ శిబిరం, అలాగే ఉచిత బీపీ-షుగర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లయన్స్ క్లబ్ రీజియన్ అడ్వైజర్, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కే. రాజేందర్ రెడ్డి పాల్గొని, కేసముద్రం లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ శిబిరంలో 70 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా 16 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి ఉచిత రవాణా సౌకర్యంతో సహా కంటి శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి రాపోలు శ్రీనివాస్, లయన్ చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్(సుబేదారి, హన్మకొండ) ప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులు గోపు రవీందర్ రెడ్డి, రాజ మల్లయ్య,తొర్రూరు లయన్స్ క్లబ్ జాయింట్ సెక్రటరీ ఎం.రవీందర్ రెడ్డి, కోశాధికారి వి. శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బొనగిరి శంకర్, ఆర్.సి (ప్రాంతీయ చైర్‌పర్సన్) దామెర సరేష్, అయ్యగారి పల్లి గ్రామ సర్పంచ్ మలిశెట్టి శోభన్, లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం చార్టర్ ప్రెసిడెంట్ కటకం చంద్రశేఖర్,పీజెడ్‌సీ వై.శ్రీరాములు, బోగోజు నాగేశ్వరాచారి, పరాంకుశం శ్రీహరి, చింతా కరుణాకర్, మదిపెద్ది వెంకటేష్, మాజీ సర్పంచ్ మామిడి శోభన్, మామిడి జనార్దన్, బి.సూర్య, బొల్లు సంపత్, ఎం.మహేష్, జి.శ్రీకాంత్, కె.వెంకన్న, టి.దేవేందర్, జి.అఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ జెండాకు అవమానం

## - అధికార పార్టీ సర్పంచ్ పంచాయితీ కార్యదర్శి



ఖానాపురం జనవరి 27, సూర్య (మేజర్ న్యూస్ ) ఖానాపురం మండలలోని చిలుకమ్మా తండా గ్రామశీలో గ్రామ పంచాయతీ జెండాగద్దెకు అవమానం జరిగింది అని గ్రామస్తులు అంటున్నారు. అధికార పార్టీ సర్పంచ్ కు నిధులులేక జెండా గద్దెకు కలర్ వేయలేని పరిస్థితి నెలకొంది. వివరాలలోకి వెళితే చిలుకమ్మా తండా గ్రామ పంచాయితీ జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ కార్యదర్శి చూపిన నిర్వహం, గ్రామ సర్పంచ్ కనీసం జెండా గద్దెకు కలరు వేయలేని దినస్థితి ఎక్కడ చూడలేదని గ్రామస్తులు కోరుతున్నారు.

# నూతన అధ్యక్షులు ఉపేందర్‌కు ఘన సన్మానం



నెల్లికుదురు జనవరి 27 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనిమునిగలవీడు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘంఅధ్యక్షులుగాబొజ్జ ఉపేందర్ ని మంగళవారం ఎన్నుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులుగా నియమితులైన బొజ్జ ఉపేందర్ నిగ్రామ సర్పంచ్ బొల్లి కొండచైతన్య నాగరాజు శాలువాకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణసంఘమండలప్రధాన కార్యదర్శి నాగవెల్లి బాలరాజు,వార్డు మెంబర్ కన్న సతీష్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ కోశాధికారి ధర్మారపు శ్రీకాంత్,యూత్ సభ్యులునగరకంటి వెంకన్న,కొమ్ము యాకన్న,నగరగంటి కృష్ణ,ఈసంపల్లి కృష్ణ,బాబు రాజు,వెల్తూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మేకల పెంపకదారుల నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## - క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఎస్సై రమేష్ బాబు



నెల్లికుదురు జనవరి 27 మేజర్ న్యూస్(సూర్య) గొర్రెల మేకల తెంపక దారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలోక్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగాఎస్సై రమేష్ బాబు,నెల్లికుదురు సర్పంచ్ పులి వెంకన్న,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ యాదవ్ పాల్గొని గొర్రెల మేకల పెంపక దారుల సంఘ సభ్యులతో కలిసి2026 సంవత్సరక్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులుఆకుల రాజు,జిల్లా సహాయ కార్యదర్శి మంచాల హరీష్,వీఆర్వో ఉప్పలయ్య,బిజెపి మండల అధ్యక్షులు చందురాజు,వార్డ్ మెంబర్ గుండెబోయినయాకన్న, తోట నాగరాజు,దొంతుల మురళి,బట్ట మేకల వెంకటేష్,దేశబోయిన ఎల్లయ్య,ఆకుల నరసయ్య, గజ్జెల వీరన్న,బోల్లు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

## - సమాజ మార్పులో సూర్య దినపత్రిక పాత్ర కీలకం

## - కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్



బచ్చన్నపేట,జనవరి27మేజర్ న్యూస్ (సూర్య) : సమాజ మార్పులో సూర్య దినపత్రిక పాత్ర కీలకమని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్ అన్నారు. 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. బచ్చన్నపేట గ్రామంలో యువ నాయకులు జిల్లా సందీప్ మరియు గ్రామ యువ నాయకులతో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని వివిధ వర్గాల ప్రజల శ్రేయస్సు, సంక్షేమమే పరమావధిగా సూర్య పత్రిక కొనసాగడం అభినందనీయమన్నారు. జరుగుతున్న వాస్తవాలను యధావిధిగా ప్రజలకు అందించి, ఆలోచింపజేసేలా చైతన్య పరుస్తూ,ఉన్నది ఉన్నట్లు వార్తలను అందజేస్తూ మన్నలను పొందుతుందని అన్నారు. పత్రికా రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని,పేర్కొన్నారు. ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా మీడియా చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా సూర్య పత్రిక నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ అల్వాల రాజు, జంగిటి సిద్ధులు, నక్కవాని గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్, మైపాల్ రెడ్డి, బచ్చన్నపేట మాజీ ఉపసర్పంచ్ కొండ హరికృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురం గ్రామంలో భూములకు రీ సర్వే



కేసముద్రం,జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని నారాయణపురం గ్రామంలో 43 సర్వే నెంబర్లకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రీ సర్వే చేస్తున్నట్లు కేసముద్రం మండల తహసీల్దార్ జి. వివేక్ తెలిపారు. మంగళ వారం నారాయణపురం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వివేక్ మాట్లాడుతూ తెలంగాణ సర్వే, సరి హద్దులు చట్టం 1924 సెక్షన్ 5(1)ఉ6(1) క్రింద నారాయణపురం గ్రామంలోని అన్ని సర్వే నెంబర్లకు సరిహద్దులు నిర్ణయించి, గ్రామంలో గ్రామ కంఠం ప్రభుత్వ స్థలాలు చెరువులు, కుంటలు వ్యవసాయ భూమి వ్యవసాయేతర భూమిని గుర్తించి నూతన సర్వే నెంబర్లు జారీచేసి గ్రామంలోని రైతులకు కొలతలతో కూడిన మ్యాపులు అందజేసి తదుపరి గ్రామసభ నిర్వహించి పట్టాదార్ పాస్ పుస్తకాలు అంద జేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏడి నూర్ సింగ్, డిఐ బుచ్చయ్య,డిప్యూటీ తహసీల్దార్ రాగం ఎర్రయ్య,ఆర్ ఐ మజీద్, సర్వేయర్లు శ్రవణ్ కుమార్,లక్ష్మణ్, నారాయణపురం గ్రామ సర్పంచ్ ధరావత్ యమున, క్యాంపు తండా సర్పంచ్ ధరావత్ కైక, పీక్ల తండా సర్పంచ్ గుగులోత్ ఝాన్సీ , ఉప సర్పంచ్ గుగులోత్ లచ్చు నాయక్, మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేద్దాం

- జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం
- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన
- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి




ఆత్మకూరు జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసామన్నారు. జాతరకు వచ్చే భక్తులు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. భక్తుల రాకపోకలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, విద్యుత్ వంటి అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. జాతరను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.



## వివేకానంద జాతీయ పురస్కారం అందుకున్న డా. మోహనకృష్ణ భార్గవ"

- ఆధ్యాత్మిక, ధార్మిక, సామాజిక, సాహిత్య రంగాల్లో సేవలను గుర్తిస్తూ జాతీయ పురస్కారంతో ఘనంగా సత్కరించిన కళానిలయం
- జాతీయ సాంస్కృతిక సంఘసేవా సంస్థ




జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 27మేజర్ న్యూస్): తెలంగాణ సారస్వత పరిషత్ వేదికగా కళా నిలయం జాతీయ సాంస్కృతిక సంఘసేవా సంస్థ ఆధ్వర్యంలో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మరియు సంక్రాంతి సాంస్కృతిక ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది. అందులో భాగంగా జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక తత్వవేత్త, సామాజిక కవి, రచయిత డా. ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవ కు "వివేకానంద జాతీయ పురస్కారం" ప్రదానం చేసారు. సంస్థ చైర్మెన్ సురేందర్, పుష్పలత నిర్వహణలో ప్రముఖ వక్త దైవజ్ఞ శర్మ సభాధ్యక్షత వహించగా, ప్రముఖ నటుడు గుండు సుదర్శన్, పూర్వ టూరిజం కమీషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, మధుసూధన్ జోషి, ప్రొఫెసర్ చందు ఆంజనేయిలు మరియు పలువురు ప్రముఖులు, విశిష్ట అతిథుల చేతుల మీదుగా శాలువా, మెమెంటో, షీల్డ్, ఫోటోఫ్రేమ్ లతో ఘనంగా సత్కరించారు.. సమాజంలో మార్పు, చైతన్యం తీసుకురావడానికి అనేక సంస్థలు మాధ్యమాల వేదికగా సామాజిక, సాంస్కృతిక, సాహిత్య, వైదిక, ధార్మిక రంగాలలో మోహనకృష్ణ చేస్తున్న కృషిని కొనియాడారు. వారు సేవలు మరింత విస్తృతంగా ముందుకు సాగాలని గుర్తిస్తూ గౌరవిస్తూ ప్రోత్సహిస్తూ ఈ పురస్కారాన్ని అందించినట్లుగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ తనకు ఈ జాతీయ పురస్కారాన్ని అందించిన సంస్థ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. పలువురు ప్రముఖురు అభినందనలు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుడు యాదగిరి పార్థివ దేహానికి నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు తూడి అంజయ్య



బచ్చన్నపేట జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశపురం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఎర్రోళ్ల యాదగిరి మృతి చెందగా విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య, మృతుడు యాదగిరి పార్థివ దేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అంతరం వారు మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్న కార్మికునికి సహజ మరణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన కార్మికునికి 5000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని అన్నారు 55 సంవత్సరాలు నిండిన లేబర్ కార్డు తొలగిస్తున్నారు ఆ కార్డును జీవితకాలం కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దామెర బాల నరసయ్య. జిల్లా కార్యదర్శి నిర్మల సత్యం. గిద్దల రవీందర్ గ్రామ అధ్యక్షులు తరిగొప్పుల బిక్షపతి, ఉపాధ్యక్షులు విద్యాల కనకయ్య ,వేలపురం బాలయ్య ,సుండు కనకయ్య గిద్దల రమేష్, సూరారి కనకయ్య, గిద్దల కిష్టయ్య, వెంకటేష్, గద్దరాజు ,నామ శ్రీనివాస్ ,రామోజీ రాజలింగం, రావుల దాసు, రాములు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యలు వెలికితీయడంలో సూర్య పత్రిక ప్రత్యేకం

- సర్పంచ్ పబ్బు సతీష్
- గ్రామపంచాయతీ ఆవరణలో సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన గ్రామపంచాయతీ పాలకవర్గం



కమలాపూర్ జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య : ప్రజా సమస్యలను వెలికితీయడంలో సూర్య పత్రిక ప్రత్యేక పాత్ర పోషిస్తుందని కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అన్నారు. మంగళవారం కమలాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో పాలకవర్గం సూర్య రిపోర్టర్ ఒస్కుల పవన్ కళ్యాణ్ తో కలిసి సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషిచేసి ప్రజల మన్నలను పొందడంలో సూర్య పత్రిక ముందు వరుసలో ఉందన్నారు. పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పత్రికలు వ్యవహరిస్తాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పత్రికలు నూతనంగా ఏర్పడిన పాలకవర్గాల దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేయాలని తెలిపారు. సూర్య పత్రిక యాజమాన్యానికి సర్పంచ్ పబ్బు సతీష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,వార్డు సభ్యులు గంధసిరి అనిల్, మౌటం నాగరాజు, మౌటం రమేష్, ఒస్కుల కీర్తన, పుల్ల శ్రీనివాస్, జన్ను స్వప్న బిక్షపతి, పుల్ల ఐలయ్య బీజేపీ నాయకులు ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పుల్ల శోభన్ బాబు, శనిగరపు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ కుమారుడి అంత్యక్రియల్లో పాడే మోసిన కొత్తపేట సర్పంచ్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 27. బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు గుర్రం అన్నపూర్ణ కుమారుడు కళ్యాణ్ కాలేయ సంబంధిత వ్యాధి రావడంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు.వారం రోజులగా చికిత్స తీసుకుంటుండగా పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందారు.మృతదేహాన్ని కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ మంగళవారం సందర్శించి, మృతదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించి అన్నపూర్ణను వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మృతుడు కళ్యాణ్ పాడెను మోసి కడసారి వీడ్కోలు ప?లికారు.ఒక్కగానొక కొడుకు మరణించడంతో అన్నపూర్ణ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు,ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కస్తూరిబాలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



చెన్నారావుపేట జనవరి 27 మెజర్ న్యూస్ సూర్య..మంగళవారం కేజీబీవీ చెన్నారావుపేట పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులైన ఈవేళ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా అంజలి, జి ఈ సి ఓ గా చరిత, ఏ ఎం ఓ గా రక్షిత, ఎంఈఓ గా సిరివల్లి,స్ ఓ గా యశశ్రీ, తెలుగు ఉపాధ్యాయురాలుగా భారతీ, హిందీ ఉపాధ్యాయురాలుగా అపర్ణ,ఇంగ్లీషు ఉపాధ్యాయురాలుగా ఐశ్వర్య,మాథ్స్ ఉపాధ్యాయురాలుగా రశ్మిత,ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలిగా అంకిత, బయో సైన్స్ ఉపాధ్యాయురాలుగా సుష్మిత, సోషల్ ఉపాధ్యాయురాలిగా కావేరి, అకౌంటెంట్ గా స్పందన, ఏఎన్ఎం గా వైష్ణవి,పిఈటిగా మమత, ఒకేషనల్ టీచర్ గా వైష్ణవి లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అద్భుత ప్రతిభను కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రత్యేక అధికారిని మ్. జ్యోతి అభినందించడం జరిగింది. విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. కేజీబీవీ విద్యార్థులు అన్ని కార్యక్రమాల్లో ముందుండాలని విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా పరిశీలన బృందం

## - ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనితీరును ప్రశంసించిన సభ్యులు







చెన్నారావుపేట జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా పరిశీలక బృందం తనిఖీ చేసిన సందర్భంగా పాఠశాల నిర్వహణ, బోధన విధానాలు, విద్యార్థుల అభ్యాస స్థాయి, మౌలిక వసతులు, శుభ్రత మరియు క్రమశిక్షణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గాయపు లింగారెడ్డి ఆధ్వర్యం లో జిల్లా పరిశీలన బృందం పాఠశాల హాజరు రిజిస్టర్, బోధన దినచర్య, పాఠ్య ప్రణాళికలు, ఉపాధ్యాయుల దినచర్య, బేస్ లైన్ , మిడ్ లైన్ ప్రశ్నపత్రాలు, నిర్మాణాత్మక మూల్యాంకనం,లైబ్రరీ ల్యాబ్ , కిచెన్ గార్డెన్ , తరగతి గది పరిశీలన,విద్యార్థుల ప్రగతి పత్రాలను పరిశీలించింది. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను ప్రణాళికాబద్ధంగా బోధిస్తున్నారని వారు గమనించారు. తరగతి గదుల్లో బోధన జరుగుతున్న విధానం, విద్యార్థుల పాల్గొనడం, ప్రశ్నలు అడగడం, సమాధానాలు చెప్పడం వంటి అంశాలు పరిశీలనలో ముఖ్యంగా చూశారు.కొంతమంది విద్యార్థులకు పునరావృత బోధన అవసరమని సూచించారు.ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి దిశగా సాగుతోందని జిల్లా పరిశీలన బృందం అభిప్రాయపడింది. ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు తరగతి గదుల్లో విద్యార్థులను చురుకుగా పాల్గొనేటట్లు ప్రశ్నలు అడగడం, చర్చలు నిర్వహించడం, నెమ్మదిగా నేర్చుకునే విద్యార్థులపై కూడా శ్రద్ధ చూపుతున్నారని గుర్తించారు.రికార్డుల నిర్వహణ, పాఠ్య ప్రణాళికలు, విద్యార్థుల ప్రగతి పర్యవేక్షణ వంటి అంశాలలో ఉపాధ్యాయుల క్రమశిక్షణ ప్రశంసనీయం అని బృందం అభిప్రాయపడింది. పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమని, వారి కృషి వల్లే విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు. వివిధ సబ్జెక్టు లలో మరియు క్రీడలలో జాతీయ రాష్ట్రస్థాయిలో చాలామంది విద్యార్థులు పాల్గొనడంలో ఉపాధ్యాయుల కృషి ని ప్రశంసించారు.జిల్లా పరిశీలన బృందం పాఠశాలలోని ప్రయోగశాల, లైబ్రరీ, కిచెన్ గార్డెన్ మరియు క్రాఫ్ట్ విభాగాలు సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.గాయపు లింగారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల తనిఖీలో జిల్లా పరిశీలక బృందం సభ్యులు డాక్టర్ మడత భాస్కర్, కె. ఆనంద మోహన్ రావు, ఎం. రాజు, రామా సంతోష్ కుమార్, సి.నాగార్జున రావు, టి.శ్రీనివాసరావు, సిహెచ్ సంపత్ పాల్గొన్నారు. ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తేజావత్ జయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నల్లబెల్లి, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య, గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్గా విధులు నిర్వహిస్తున్న గజ్జి స్వప్న బావ యాకోబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను నల్లబెల్లి సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు వార్డు సభ్యులు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ, తక్షణ సహాయంగా ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు పరికి రమ కోర్నెలు, కనకం నవీన్, ముస్కే చైతన్య భరత్, సామల లలిత రాజు, పెద్దబోయిన రాజన్న, బుస రాజేశ్వరి లచ్చున్న, పిట్టల సంధ్యారాణి ప్రవీణ్ , దండు ప్రవాని నరేష్, నాగెల్లి అనిల్, మాసంపల్లి అఖిల్, మామిడి వేణు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతర పనులను పర్యవేక్షణ

## - భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి ఎంపీడీవో లావణ్య



తరిగొప్పుల జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులందరూ సమిష్టిగా పనిచేయాలని తరిగొప్పుల ఎంపీడీవో లావణ్య అన్నారు మంగళవారం రోజున బొంత గట్టు నాగారం బొత్తల పర్రె గ్రామ శివారులోనీ ఏడు పోచమ్మల దేవాలయం వద్ద వెలిసిన సమ్మక్క సారలమ్మ ఆలయంలో జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు సలహాలు అందించారు వారు ఆలయ ప్రాంగణాన్ని మొత్తం పరిశీలిస్తూ మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు మరియు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని సౌకర్యాలను కల్పించి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుర్రె మల్లయ్య భూక్య జుమ్లాల్ గ్రామ కార్యదర్శి సొంటెక్క రాజు మాధవి గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ కార్మిక సమాఖ్య మండల కమిటీ ఎన్నిక



దంతాలపల్లి,జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): టీఎస్ తెలంగాణ కార్మిక సమైక్య రాష్ట్ర కార్యదర్శి జల్ల పరశురాములు ,మహబూబాద్ జిల్లా అధ్యక్షులు దైదసాగర్ ఆధ్వర్యంలో దంతాలపల్లి మండల కమిటీ అధ్యక్షునిగా తూర్పాటి వెంకన్న ఉపాధ్యక్షునిగా కొండ యశ్వంత్,కార్యదర్శిగా తూర్పాటి వేణు లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మహంకాళి వెంకట్ రాములు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మారపు వెంకన్న,డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి దైద సుధాకర్, నియోజకవర్గ అధ్యక్షులు ధర్మారపు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బూర్గుల ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయం

## - బూర్గుల ఫౌండేషన్ వ్యవస్థాపకులు బూర్గుల విజయ కమలాకర్



కొడకండ్ల జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): సమాజ హితం కోసం పని చేసినప్పుడు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని బూర్గుల ఫౌండేషన్ వ్యవస్థాపకులు బూర్గుల విజయ కమలాకర్ అన్నారు. కొడకండ్ల మండలలోని మొండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూర్గుల ఫౌండేషన్ సహకారంతో పాఠశాలలో నూతన హంగులతో వేదికను నిర్మింపజేసి గణతంత్రం దినోత్సవం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా బూర్గుల ఫౌండేషన్ వ్యవస్థాపకులు బూర్గుల విజయ కమలాకర్ మాట్లాడుతూ.. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలనే దృఢ సంకల్పంతో గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఫౌండేషన్ తరపున పాఠశాలలో స్టేజి నిర్మించడం జరిగిందని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో మొండ్రాయి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అదేవిధంగా పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తగిన ప్రోత్సకాన్ని అందిస్తానని విద్యార్థులు వారికి ఏ రంగంలో రాణిస్తారో క్రీడలలో జానపద పాటలు ఆటలు అథ్లెటిక్స్ వంటి వాలీబాల్ చెస్ వివిధ రకాలైనటువంటి వ్యాసాలలో ఏ రంగంలో రానిస్తారో వారికి ఆ రంగంలో వాళ్లకు వెన్ను తట్టి ఉండి వాళ్లకు ప్రోత్సాహకాలు అందించి వారికి ఒక ఉన్నత స్థాయికి తీసుకురావాలని ఒక లక్ష్యంగా ముందుకెళ్తున్నానని అన్నారు. మొండ్రాయి గ్రామం పెద్దలు యువత పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బూర్గుల ఫౌండేషన్ యొక్క సేవలు జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని వివిధ రకాల సేవ కార్యక్రమాలు మునుముందు ఇంకా ఎన్నో చేయాలని కోరుకుంటూ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బృందం గ్రామ పెద్దలు యువత బాకీ శాంప్రసాద్ పాల్గొన్నారు.




# ఉత్తమ వ్యవసాయ అధికారిగా కే.రాజుకు పురస్కారం

## - మండల రైతులు హర్షం



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 27. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా బయ్యారం మండల వ్యవసాయ శాఖ అధికారి కే.రాజు ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా మండల రైతులు మంగళవారం వారి సేవలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గుర్తించి అవార్డు ఇచ్చినందుకు మండలంలోని రైతులు,ఆదర్శ రైతులు వ్యవసాయ అధికారికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయానికి కావాల్సిన యూరియ పంపిణిలో రాష్టంలో తొలిసారిగా ఎరువుల పంపిణి కార్డు ప్రవేశపెట్టి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా నవంబర్ ఆవిష్కరించి తద్వారా మండలంలోని మారుమూల గ్రామాలకు రభీ సాగు రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మండల వ్యాప్తంగా పలు విడతలలో 29 గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 50 వేల యూరియ బస్తాలు పంపిణి చెయ్యడం జరిగిందన్నారు.ఎరువులు,విత్తనాలు సకాలంలో రైతులకు అందించి వారికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండటం వల్ల ప్రభుత్వం గుర్తించి పురస్కార పత్రాన్ని అందించడం జరిగిందన్నారు అన్నారు..జిల్లా కలెక్టర్ చేతుల మీద పురస్కార పత్రం అందుకోవడం ఇది రెండవ సారి అని వారు తెలిపారు..మండలంలోని రైతులకు మరింత సేవలు అందించేందుకు కృషి చేస్తానని రాజు తెలిపారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు

## - ప్రారంభించిన పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి





ఆత్మకూరు జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): సమ్మక్క సారక్క జాతర, అగ్రంపహాడ్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ద్వారా మంగళవారం ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడడమే కాకుండా ఆరోగ్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రెడ్ క్రాస్ కు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. రక్తదానమే కాకుండా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ అభ్యున్నతికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలోనే ఉత్తమ రెడ్ క్రాస్ గా హనుమకొండ ను నిలిపిన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మా పాలకవర్గం సహకారం తో రెండు సంవత్సరాలకు ఒక సారి నిర్వహించే సమ్మక్క సారక్క జాతర, అగ్రంపహాడ్ లో ప్రతిసారి ఆరోగ్యశిబిరం నిర్వహించి భక్తులకు, ప్రజలకు ఈ ఐదు రోజులు డాక్టర్లు పరీక్షించి ఉచితముగా మందులు పంపిణి చేస్తామన్నారు.ఈ ఆరోగ్య శిబిరం కార్యక్రమం లో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, ఆర్.డి. ఓ డాక్టర్ కె. నారాయణ, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు : ఈ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్, బీళ్ళ రమణారెడ్డి, ఈ. ఓ అద్దంకి నాగేశ్వర్ రావు, అగ్రంపహాడ్ జాతర చైర్మన్ వంచ రంగా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, అగ్రపహాడ్ సర్పంచ్ గంగుల మహేందర్, అక్కంపేట సర్పంచ్ : ముద్దం సాంబయ్య, రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ : డా. జె. కిషన్ రావు, అధికారులు, భక్తులు , రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా ప్రశాంస పత్రం అందుకున్న కానిస్టేబుల్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 27. బయ్యారం పోలీస్ స్టేషన్ లో బ్లూ కోట్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పెండెకట్ల కోటేశ్వరరావు ఉత్తమ పోలీస్ సేవ ప్రశంస పత్రం అందుకున్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖలోని విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పెండెకట్ల కోటేశ్వరరావు కలెక్టర్ అద్వైత్ కుమార్, ఎస్పీ శభరీష్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్నట్లు తెలిపారు.ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న కానిస్టేబుల్ తనకు డ్యూటిలో సహకరించిన అధికారులకు,తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముల్కనూర్ మినీ మేడారం జాతరకు ముస్తాబు

- నేటి నుంచి 31 వరకు తల్లుల దర్శనం
- ఏర్పాట్లను పరిశీలించిన డిసిపి కవిత
- వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో రానున్న భక్తులు






భీమదేవరపల్లి, జనవరి 27(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో నిర్వహించనున్న మినీ మేడారం జాతరకు సర్వం సిద్ధమైంది. నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు జరగనున్న జాతరకు వేలాది మంది భక్తులు తరలివచ్చి సమ్మక్క-సారలమ్మలను దర్శించుకోనున్నారు. జాతర సందర్భంగా భక్తులు ఎత్తు బంగారం, చీరలు, సారెలు, పసుపు, కుంకుమలతో తల్లులకు మొక్కులు చెల్లించనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని జాతర కమిటీ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. తాగునీరు, క్యూలైన్లు, భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. స్నానాల ఘట్టాల కోసం పైపులైన్లు ఏర్పాటు చేయడంతో పాటు తాత్కాలిక మరుగుదొడ్లను సిద్ధం చేశారు. సమ్మక్క--సారలమ్మల గద్దెలకు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. ప్రధాన పూజారి దోబె నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం.. నేడు సారలమ్మ గద్దెకు రానుండగా, రేపు సమ్మక్క గద్దెకు రానున్నారు. శుక్రవారం భక్తులు తల్లులకు మొక్కులు సమర్పించనుండగా, శనివారం సమ్మక్క--సారలమ్మలు వన ప్రవేశం చేయనున్నట్లు తెలిపారు.

జాతరలో భక్తులకు సేవలు

ముల్కనూర్‌లో నిర్వహించనున్న సమ్మక్క--సారలమ్మ జాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేపట్టారు. ఖాజీపేట్ ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి పర్యవేక్షణలో ఎల్కతుర్తి సీఐ రమేష్ నేతృత్వంలో ముల్కనూర్, వంగర ఎస్?ఐలు రాజు, దివ్య ఆధ్వర్యంలో 60 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సెంట్రల్ జోన్ డిసిపి కవిత తెలిపారు. ఈ మేరకు జాతర ఏర్పాట్లను డిసిపి మంగళవారం పరిశీలించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తుందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా భక్తులకు వైద్య సేవలందించేందుకు ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మూడు షిఫ్టుల్లో 25 మంది వైద్య సిబ్బందిని నియమించినట్లు వైద్యాధికారిని డా. జోష్ణ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. జాతర పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ తెలిపారు. 80 మంది పారిశుద్ధ్య కార్మికులు, 20 మంది సూపర్వైజర్లను రెండు షిఫ్టుల వారిగా విధుల్లోకి దింపినట్లు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి

జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల ఐలయ్య

సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. గద్దెలకు పెయింటింగ్ చేయించడంతో పాటు భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు ఏర్పాటు చేశాము. పోలీస్?, రెవెన్యూ అధికారుల సమన్వయంతో జాతరను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తాము. భక్తులు కూడా సహకరించి జాతరను విజయవంతం చేయాలి.



# ఇంటర్ విద్యను బలోపేతం చేయాలి

- డిఐఈఓ మదార్
- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్

నెల్లికుదురు జనవరి 27 మేజర్ న్యూస్(సూర్య) విద్యను బలోపేతం చేయాలని డి ఐ ఈ ఓ మదార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గెస్ట్ హౌస్ లోతెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ టీజీఎల్ ఏ 711జిల్లా జనరల్ సెక్రెటరీ కందికొండ బాబు మహబూబాబాద్ జిల్లా కమిటీ2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లాడిఐఈఓ సి.హెచ్ మదర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించి నట్లు తెలిపారు. డి ఐ ఈ ఓ మాట్లాడుతూ ఇంటర్ వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని ఇంటర్ విద్యా బలోపేతం చెయ్యాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో డెక్ మెంబర్ శ్రీ కుమార్, ప్రిన్సిపల్ సంఘం అధ్యక్షుడు శ్రీ పొక్కుల సదానందం,టిగ్లా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. కే నయింపాషా, టీ.జీ.వో నాయకులు డి.పి.గణేష్, లైబ్రరీ నాయకులు శ్రీహలునాయక్,టీజీఎల్ఏ రాష్ట్ర నాయకులుమల్లయ్య ,జిల్లాఅధ్యక్షులు నెలకుర్తి నాగిరెడ్డి, జిల్లాఉపాధ్యక్షులు వీరస్వామి,కిరణ్ జాయింట్ సెక్రటరీ నాగారపు సురేందర్,ఎగ్జిక్యూటివ్ మెంబర్అప్పారావు,సాహిద్ నవీన్, ఉప్పలయ్య పాల్గొన్నారు.



# ఉత్తమ ఎంపీడీవో గా ప్రశాంస పత్రాన్ని అందుకున్న ఎంపీడీవో

- కలెక్టర్ అభినంద వెల్లువల్లో ఎంపీడీవో సింగారపు కుమార్



నెల్లికుదురు జనవరి,27మేజర్ న్యూస్ (సూర్య) ఎంపీడీవో సేవలు అంచలంచలుగా అందిస్తూ గ్రామాలలోని గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు వెళుతూ గ్రామాల అభివృద్ధి దిశగా సేవలు అందిస్తూ నెల్లికుదురులో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో సింగారపు కుమార్ కు ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవలు అందించినందుకుగాను కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా మహబూబాబాద్ కలెక్టరేట్లో జరిగిన గణతంత్ర వేడుకలలో భాగంగా ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఈ అవార్డు అందుకున్నందుకు మరింత బాధ్యత పెరిగింది అని అన్నారు. మండల ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు ఎంపీడీవో అందుకున్న అవార్డు పట్ల హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అగ్రంపహాడు సమ్మక్క జాతరకు భారీ బందోబస్తు



ఆత్మకూరు జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): మినీ మేడారంగా వెలుగొందుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సీపీ సన్ ప్రిత్ సింగ్ అన్నారు. ఆత్మకూరు మండలం అగ్రంపహాడు సమ్మక్క జాతరను మంగళవారం సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన చెప్పారు .జాతరలో అడుగడుగునా పోలీసులను ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. వారం రోజులుగా జరిగే జాతరకు లక్షలాది మంది భక్తులు తరలి వస్తున్నారని నిఘా ఉంచేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని సిపి చెప్పారు. జాతరలో క్యూ లైన్ ల పైన గద్దెల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు అధికారి చెప్పారు ఇంకా ట్రాఫిక్కు జామ్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు ఆయన వివరించారు . ఈ సందర్భంగా డిసిపి అంకిత్ కుమార్, ఏసిపి సతీష్ బాబు ,ఆత్మకూరు సిఐ ఆర్ .సంతోష్ , స్థానిక పోలీస్ అధికారులు రవీంద్రా చారి దామెర ఏస్ ఐ అశోక్ ,జాతర కమిటీ చైర్మన్ వంచరాజీ రెడ్డి ,జాతర కార్యనిర్వాణాధికారి అద్దంకి నాగేశ్వరరావు ,పలువురు సమ్మక్క జాతర డైరెక్టర్లు స్థానిక సర్పంచి గంగుల మహేందర్, స్థానిక పోలీస్ సిబ్బంది ,సమ్మక్క జాతర పూజారులు సారంగపాణి ,వెంకన్న, సాంబశివరావు పలువురు పాల్గొన్నారు. తొలుత కమిషనర్ అధికారులు తల్లుల దర్శనం చేసుకుని పూజలు జరిపారు.

# పొంగులేటికి శుభాకాంక్షలు తెలియజేసిన డోర్నకల్ నియోజకవర్గ నర్సింహులపేట్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్



నర్సింహులపేట జనవరి 27 సూర్యా మేజర్ న్యూస్. దావోస్‌లో తెలంగాణ మోడల్ దేశ సగటును మించిన పనితీరు 2024, 2025 దావోస్ ఎంవోయూల అమలులో తెలంగాణకు 60 శాతం స్ట్రైక్‌రేట్, దేశ సగటు 35 శాతం మాత్రమే సాధించి తెలంగాణ రైజింగ్ విజన్‌తో భారీ పెట్టుబడి ఒప్పందాలు చేసుకొని అదేవిధంగా భారత్ ఫ్యూచర్ సిటీ, తొలి నెట్ జీరో స్మార్ట్ సిటీపై గ్లోబల్ ఆసక్తి చాటి క్యూర్, ప్యూర్, రేర్ వ్యూహంతో 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తో పాటు అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన గౌరవ రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## మేడారం మహా జాతరకు మూడు రోజులు సెలవులు ప్రకటించాలి

### - ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న



గూడూరు జనవరి 27 మేజర్ న్యూస్( సూర్య): మేడారం మహా జాతరకు మూడు రోజులు సెలవులు ప్రకటించాలని తెలంగాణ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర తెలంగాణ లోని ములుగు జిల్లాలో జరిగే ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారని. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగస్తులు వారి మొక్కలను చెల్లించుకునేందుకు మహా జాతరకు వస్తుంటారని వారిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మేడారం మహా జాతరకు మూడు రోజులు సెలవులు ప్రకటించాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేడ వెంకన్న, కొట్టెం రవి, రేగ సాంబయ్య, సుంచ లక్ష్మయ్య, దారం వెంకటేశ్వర్లు, రేగ రమేష్, మద్దెల రమేష్,ధనసరి రమేష్,రేగ వెంకన్న, లింగాల లక్ష్మీనారాయణ, పూనెం భద్రయ్య, లు పాల్గొన్నారు.

## పశు పోషణలో పౌష్టికాహారం పరిశుభ్రతే ముఖ్య పోషకాలు లభిస్తాయి

### - జిల్లా పశువైద్యాధికారి కిరణ్ కుమార్



నర్సింహులపేట,జనవరి27 సూర్య మేజర్ న్యూస్.పాడి అభివృద్ధిలో పశువులు క్రమం తప్పకుండా చూడి కట్టడం అత్యంత ప్రధానమైన అంశమని,మూగజీవాలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి పశుపోషకులు టీకాలు వేయించుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి కిరణ్ కుమార్ సూచించారు.మంగళవారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో పశువుల ఆరోగ్య శిబిరాన్నినిర్వహించారు.పాడిపశువులకి చూడి పరీక్షలు,కట్టని పశువులకు చికిత్స చేయడం మరియు పెంపుడు కుక్కలకి రాబిస్ వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుప్పాల రవీందర్,డాక్టర్ సౌమ్య చందర్,డాక్టర్ వినోద్,గోపాలమిత్ర, సూపర్వైజర్ అనిల్,అంజాత్,యాకుబ్ పాషా,రాజు,పవన్ పాల్గొన్నారు.

## మద్ది మేడారం జాతరలో పోలీసు సమీక్ష సమావేశం నిర్వహించిన గ్రామీణ సిఐ సాయి రమణ



నల్లబెల్లీ ,జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య, మండలంలోని మద్ది మేడారం టేకుల మేడారం జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పోలీస్ సిబ్బందికి గ్రామీణ సిఐ సాయి రమణ సూచనలు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు. జరిగిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై వి గోవర్ధన్. రెండవ ఎస్ ఐ. వెంకట్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ శ్రీను



గూడూరు జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) : మంగళవారం రోజున కోబల్ తండ గ్రామ పరిధిలోని లైన్ తండా గ్రామంలో మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి గారి సహకారంతో లైన్ తండా గ్రామానికి చెందిన శ్రీ బానోత్ సరిత గారికి 36వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ శ్రీను మాజీ ఎంపిటిసి ఇస్లావత్ స్వామి కాంగ్రెస్ యువజన నాయకులు తేజావత్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బోడ బిచ్చు, ఆర్ఎంపి బానోతు యాకూబ్ , ఆరవ వార్డు మెంబర్ బదవత్ జ్యోతి జవహర్లాల్, తేజవత్ ఈరమ్మలు అందించారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని గుర్తించాలని తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేత



నర్సింహులపేట జనవరి 27 సూర్య మేజర్ న్యూస్. మండలంలోని పడమటి గూడెం గ్రామంలో ప్రభుత్వ భూమి లేక వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గ్రామంలో క్రీడా ప్రాంగణానికి గ్రంథాలయం నిర్మాణం కోసం మరియు ప్రభుత్వ భవనాల నిర్మాణ కోసం ఇతరత్రా ప్రభుత్వ అవసరాల కోసం గ్రామంలో ఉన్నబడిన ప్రభుత్వ భూమిని గుర్తించాలని మంగళవారం తాసిల్దార్ రమేష్ బాబుకి వినతిపత్రం అందజేశారు. గ్రామ శివారులోని నర్సింహులపేట రెవెన్యూ సర్వేనెంబర్ 772/అ /1/1, సర్వే నెం. 868, 869 లలో గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన మూడు ఎకరాల భూమిలో ఇండ్ల స్థలాలకు ఇచ్చినది పోను ఇంకా ఏమైనా మిగిలి ఉంటే సర్వే చేసి గుర్తించాలని, సర్వే నెం. 911, 911/1 లలో గల విస్తీర్ణం. ఎ. 8-13 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించాలని అన్నారు. సర్వే నెం. 883, 884 లలోని ఊర కుంట కట్ట చెరువుకు హద్దులునిర్ణయించాలని, సర్వే నెం. 781 కుమ్మరివాని కుంట చెరువు భూమికి హద్దులు నిర్ణయించాలని, కొంతమంది రైతులు శిఖం భూమిని ఆక్రమించుకొనిదున్నుకుంటున్నారని, పడమటి గూడెం స్టేజి వద్ద సర్వే. నెం. 765 లోని ఇండ్ల స్థలాలకు కేటాయించిన ప్రభుత్వ భూమిని నిరుపేదలు కాక స్వంత పట్టా భూమి కలిగి, ఆర్థిక స్థోమతలు కలిగి ఉన్నవారు రెండు మూడు ఫ్లాట్లుఆక్రమించుకున్నారని వాటిని వెలికి తీసి నిజమైన నిరుపేదలకు అందించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో చిర్ర యాకయ్య, చిర్ర ఉప్పలయ్య తోపాటు పిట్టల లింగయ్య పాతూరి వెంకట్ రెడ్డి మంచాల శ్రీశైలం ఉన్నారు.

## కష్టజీవుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోంది

### - డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న

### - అఖిలభారత నిరసన దినం కరపత్రం విడుదల



నెల్లికుదురు జనవరి 27 మేజర్ న్యూస్(సూర్య) నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. మంగళవారం మండలంలోని ఆలేరు గ్రామంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో జనవరి 28న జిల్లా కేంద్రాలలో జరుగు అఖిలభారత నిరసన దినం కరపత్రాన్ని నేడు విడుదలచేశారు. ఆయనమాట్లాడుతూభారతరాజ్యాంగంపైప్రమాణంచేసి అధికారంలోకి వచ్చిన మోడీ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. కష్టజీవులైన కార్మిక వర్గం అసంఘటిత స్కీంవర్కర్లు వ్యవసాయ కూలీలు భూమిలేని పేద రైతులపై దాడికి దిగిందని అన్నారు. అందులో భాగంగా నూతన లేబర్ కోడ్స్,నూతన విత్తన,విద్యుత్ బిల్లులు,జిరాంజి చట్టం,అరావలి పర్వతాలు ధ్వంసానికి అనుమతి, ఓటు హక్కు హరింపు,మతపరమైన దాడులు ఇలా నేడు బీజేపీ ప్రభుత్వంచేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలలో ముఖ్యమైనవి అని అన్నారు.వీటికి వ్యతిరేకంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జనవరి 28న దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల కేంద్రాలలో అఖిలభారత నిరసన దినంగాఆందోళన నిర్వహించాలని పిలిపించిందని తెలిపారు. నిరసన కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకుసిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఈర్ల వెంకన్న, కావటి రమేరుష్,గూడెల్లి కృష్ణ,మహేషరు,రాజు,వాసు, నరసయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.